THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 302 ** హైదరాబాద్, శుక్రవారం, 19-11-1965 ** 6 పేజీలు 7 పైసలు

రాష్ట్రాల పునర్విభజన మళ్ళీ జరగాలని ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 18: భాషా ప్రయుక్తమైన సరిహద్దులను తొలగించివేస్తూ దేశాన్ని తిరిగి రాష్ట్రాలుగా పునర్విభజించాలని రాజ్యసభకు చెందిన ఎం. పి. శ్రీ జగన్నాథ్ పహాడియా తెల్పిన అనధికార తీర్మానం రాజ్యసభలో డిసెంబరు 8వ పరిశీలనకు వస్తుంది. పరిపాలనాత్మకంగా ఆర్థికంగా పటిష్ఠమైన రాష్ట్రాల ఏర్పాటు నిమిత్తం పరిపాలనా నేత్తలు, న్యాయవేత్తలు, ఎం. పి. లతో రాష్ట్రాల పునర్విభజన సంఘం నియమింపబడాలని ఆయన కోరుకున్నారు. గత 15 సంవత్సరాల రాష్ట్ర పరిపాలనా వ్యవహారాల అనుభవం ఈ పునర్నిర్మాణావశ్యకతను సూచిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

చెస్టర్ బౌల్స్ సబర్మతీ ఆశ్రమ సందర్శన

అహ్మదాబాదు, నవం 18: అహింసాత్మకమైన తన పలపరాయ్య వ్యతిరేక విధానం ద్వారా ఇండియా, పాకిస్తాన్, బర్మా, సింహళాలే కాకుండా దాదాపు ఆఫ్రికా రాజ్యాలన్నీ స్వాతంత్ర్యం పొందినందుకు తనాడే గాంధీజీ బ్రతికివున్నట్లయితే ఎంతో సంతోషించేవారని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించిన సందర్భంగా అన్నాడు- మార్టిన్ లూథర్ కింగ్ వంటి అమెరికా పౌర హక్కుల ఉద్యమ నాయకులు కూడా మహాత్ముని పద్ధతులనే అనుసరించడం ఆయనకు మరింత హర్ష ప్రదమైతే ఉండేదన్నాడు- భారతదేశ సామాజిక ప్రగతికికూడా బాపూజీ హర్షించి ఉండేవారన్నాడు-

కొత్తపన్నుల ప్రతిపాదన తేబోతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

శాసనసభ శీతకాల సమావేశం ప్రారంభం

రాష్ట్ర అధికారభాషబిల్లు ఫిబ్రవరికి వాయిదా

హైదరాబాద్, నవంబరు 18

ఈ సాయంత్రము ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశములో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సెషన్‌లోనే పన్నుల విధింపు జరుగగలదని పకటించారు. పన్నులను గురించిన ఇతర సూచన లేమీ ఆయన చేయలేదు. రాష్ట్రములో అధికార భాషగా తెలుగును ప్రవేశ పెట్టేందుకు బిల్లు ఇంకా సిద్ధము కాలేదనీ కాబట్టి ఆబిల్లు వచ్చే ఫిబ్రవరి సెషన్‌లో ప్రవేశ పెట్టబడగలదనీ కూడా ముఖ్యమంత్రి అనారు.

నేడు సాయంత్రము శాసనసభ సమావేశము ప్రారంభమైనప్పుడు, పరిపక్వ నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఈ సెషన్‌లో ప్రవేశ పెట్టడానికి మునుపు వాగ్దానము చేయబడి ఉన్న అధికార భాషాబిల్లును గురించి ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి జవాబిస్తూ కేవలము అత్యవసరమైన కొన్ని బిల్లుల పరిశీలన కోసము డిసెంబరు 6 వరకే ఈ సెషన్ సమావేశములో ఉంచబడు తుందనీ మూడు యూనివర్సిటీల బిల్లు లు, రాష్ట్రములో పంటల పరిస్థితిని గురించిన ప్రభుత్వ తీర్మానము, పన్నుల విధింపు బిల్లు మున్నగునవి మాత్రమే పరిశీలింప బడుతాయనీ వివరించారు. అధికార భాషాబిల్లు పరిశీలనకు సమయము చాలక పోవచ్చునన్నారు. ఫిబ్రవరిలో శాసనసభ బడ్జెటు సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి కాబట్టి ప్రశాంతితో జరుగుతాయనీ అప్పుడు ఈ అధికార భాషాబిల్లు చేపట్ట బడగలదనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇందు పై స్పీకర్ తోను ప్రతిపక్షాల నాయకులతోను సమాలోచించి నిర్ణయము గైకొనబడు తుందన్నారు.

పేపర్ లెమోనాట్ల నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఇక ఈయేడాది పన్నులు విధించడము ఉండదని అనేక వాగ్దానాలు చేసిన విమ్మట కూడా ఇంకా ఈ సెషన్‌లో పన్నుల బిల్లును ప్రతిపాదించడము చాలా ఆశ్చర్యకరమైన విషయమనీ ఈపన్నుల విధింపునకు శాసన సభవారు ఆమోదించడము కష్టమనీ అన్నారు. అధికార భాషా బిల్లునుకూడా పరిశీలించేందుకు అనువుగా ఈ శీతాకాల సమావేశ వ్యవధిని పొడిగించాలని శ్రీ విశ్వనాథం కోరారు. డిసెంబరు 11న నగరానికి వచ్చేస్తున్న ప్రధాని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి శాసన సభ్యుల సమావేశములో కూడా ప్రసంగించే ఏర్పాటు చేయాలని ఆయన ఒక సూచన కావించారు.

శాసనసభ శీతాకాల సమావేశము నేడుసభాపతి శ్రీ బి. విఠల్ రావు రెడ్డి అధ్యక్షతన ప్రారంభమై ఎక్కువ కార్యక్రమం ఏమీ నిర్వహించకుండానే రెండు గంటలలో వాయిదాపడింది. ప్రశ్నోత్తరాల కార్యక్రమం అనంతరం సమావేశ వివరాలను గురించి ముఖ్యమంత్రి ప్రసంగించారు- విమ్మట బిల్లులు కొన్ని ప్రవేశపెట్టబడినాయి- వాటిపరిశీలనకు సభ్యులు వ్యవధికోరినందున సభాపతి సమావేశాన్ని అనుకున్న సమయము కన్న ముందుగానే వాయిదా వేశారు.

తొలుత శాసనసభలో ఈ సాయంత్రము శాసనమండలిగ సభ్యుడు శ్రీ కె. వెంకటకృష్ణ మృతికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానించబడింది- సభ్యులంతా ఒక నిమిషం వేచి నిలుచుండి మౌన ప్రార్థనచేశారు-

నేడుశాసనసభలో రెవెన్యూమంత్రి శ్రీ ఎన్- రామచంద్రారెడ్డి తెలంగాణా ప్రాంత జాగీర్ల కమ్యుటేషన్ రెగ్యులేషన్ చట్టం (1949)సవరణ బిల్లును ప్రవేశపెట్టారు- జాగీరుకు చెల్లించదగే కమ్యుటేషన్ మొత్తం 10 వేలకుమించని జాగీ జాగీర్లకు 1960 మార్చికంటే ఎట్టి చెల్లింపు జరుగలేదని మాజీ జాగీర్దార్లకు కమ్యూటేషన్ మొత్తంగాని లేదా రు.25గాని ఏది తక్కువైతే అది-చెల్లించడానికి కొనసాగి చేందుకు ఈ సవరణ ఉద్దేశించబడింది- ఎస్టేట్లు జాగీర్ల చట్టంబిల్లు క్రింద భారత సైనికుల దావాల విచారణ పొడిగించవుసుకు ఉద్దేశిస్తూ కేంద్రమే ఒకబిల్లు తేదలుస్తున్నందున శాసన సభలో పరిశీలనకుఉద్దేశించబడినబిల్లును సభవారి అనుమతిపై నేడు రెవెన్యూ మంత్రి ఉపసంహరించారు;

శాసన సభ గత సెషన్ వాయిదా వేయబడినప్పటి నుండిగవర్నరుమూడు ఆర్డినెన్సులను జారీ చేశారు పురపాలక సంఘ ఎన్నికలను గురించి 2 సహకార సంఘాలను గురించి. సివిల్ ఉద్యోగాలపద్ధతినిగురించి ఇవి శాసనసభకు బిల్లుల రూపములో రావాలి కాబట్టి వీటిని కూడా ప్రతిపాదించి చర్చించుకోవాలని తెలుస్తున్నది.

యంత్రాగమునకు సంబంధించిన సాధారణబిల్లులు 12, కొన్ని ఇతర బిల్లులపై జాయింటు సెలెక్టు కమిటీ వారి నివేదికలు కూడా ఈ సమావేశములో చర్చించబడవచ్చునని తుంటున్నారు-

ఈ సమావేశంలో లెవీవిద్యుతినిగురించి కూడా కొంత చర్చ జరుగవచ్చునన్నట్లు అందరూ దీనికి సముఖతను చూపినప్పటికీ ప్రస్తుతాటంక పరిస్థితులదృష్ట్యా ప్రదేశాలకు సంబంధించినసభ్యులు ఈసిద్ధతిని ప్రస్తుతానికి రద్దుచేయుమనికాని, లేక లైటులివ్వవలసినవాన్యపురేటులో కొంత తగ్గించుమని కాని కోరవచ్చునని తెలుస్తున్నది-

ప్రతిపక్షనాయకుడు పిల్లలమర్రి వెంకటేశ్వరులు కామన్వెల్తుమంత్రి భారతదేశం వైదొలగాలని కోరదలచిన ప్రతిపాదనపై కూడా ఆయన చర్చ కోరవచ్చునట.

మరి కొంతకాలం వరకు విదేశమారక ద్రవ్యం ఇబ్బందులు

లోకసభలో ఉప మంత్రి శ్రీభగత్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 18

మరికొంత కాలమువరకు భారత దేశానికి విదేశ మారక ద్రవ్యము కొరకు ఇబ్బందిగానే ఉంటుందని నేడు లోకసభలో ఆర్థిక శాఖలో స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ వెల్లడించారు.

ప్రస్తుతము ప్రభుత్వము తీసుకొన్న చర్యలఫలితంగా విదేశమార ద్రవ్యం పరిస్థితిచక్కపడిందా అని శ్రీ ఎస్. పి. చతుర్వేది అడిగిన ప్రశ్నకు సైద్ధాంతికముగా మంత్రి జవాబిచ్చారు.

గత సంవత్సరము నవంబర్ 12 నాటికి రిజర్వు బ్యాంకులో విదేశ మారక ద్రవ్యము నిల్వ మొత్తము రూ 84 49 కోట్లు. ఇక ఈ సంవత్సరము నవంబరు 18 నాటికి ఆ నిల్వ రూ 95-0 కోట్లు మాత్రమే. 1965 ఏప్రిల్ నుండి అంతర్జాతీయ నిధి నుండి రూ. 47.6 కోట్లు తీసుకొన్నా విదేశమారకము నిల్వస్థితి ఇంకా వృద్ధి కాలేదని శ్రీ భగత్ వివరించారు.

రాష్ట్రంలో ప్రధాని ద్విదిన పర్యటన

హైదరాబాద్, నాగార్జునసాగర్, రాజమండ్రి, విశాఖపట్టణం, తిరుపతుల్లో కార్యక్రమాలు

హైదరాబాద్, నవం 18

వచ్చే మాసం ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజులపాటు పర్యటించనున్న ప్రధాన మంత్రి కార్యక్రమం వివరాలు నేడు తెలియ వచ్చాయి.

నేటి ఉదయం ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన ముఖ్య మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వివరించిన ప్రకారం డిసెంబర్ 11న ఉదయం 10 గంటలకు ప్రధాని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి నగరానికి చేరుకుంటారు. విమానాశ్రయం నుండి నేరుగా ఆయన రాజభవన్ వెళతారు. ఆ తర్వాత వెంటనే నగర శివార్లలోని రామచంద్రాపురానికి వెళ్ళి అక్కడ భారీ విద్యుత్ పరిశ్రమ కర్మాగారానికి శంకుస్థాపన చేస్తారు. నాటి సాయంత్రం 5 గంటలకు ఫలేమైదాన్ స్టేడియంలో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. ఆ తర్వాత ప్రధాన మంత్రి 7-30కు బైలుదేరి నాగార్జునసాగర్ రాత్రికి చేరుకుంటారు.

రాత్రి విద్యుద్దీపాల కాంతిలో ప్రపంచంలో కెల్లా సువిశాలమైన నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణాన్ని ప్రధాని తిలకిస్తారు శ్రీ శాస్త్రిఆరాత్రి అక్కడే అతిథి గృహంలో విశ్రమించి ఉదయాన్నే డాం నిర్మాణ కార్యక్రమాన్ని తనిఖీ చేస్తారు.

నాగార్జునసాగర్ నుండి ప్రధాని శ్రీ శాస్త్రి రాజమండ్రికి విమానంలో ప్రయాణమై 11-30 గంటలకు చేరుకొని అక్కడ మధ్యాహ్నం 2-30కు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అక్కడి నుండి ఆయన విశాఖపట్టణం వెళ్ళి సాయంత్రం 4-30 గంటల ప్రాంతంలో బదవ ఉక్కు కర్మాగారాన్ని సెలకొల్పనున్న స్థానాన్ని పరిశీలించిన తర్వాత 5-30లకు బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

ప్రధాని శ్రీ శాస్త్రి పర్యటన సందర్భంగా తిరుపతి దేవస్థానంలో ఆయన కనుల కంగారంతో తూచి, ఆ బంగారాన్ని కాండ్లల్లో మరుపు పెట్టాలని నిర్ణయించబడింది. శ్రీ శాస్త్రి విశాఖపట్టణం నుండి మద్రాస్ వెళ్ళి, అక్కడి నుండి కారులో తిరుపతి వెళ్తారు. ఈ కార్యక్రమం వివరాలు ఇంకా రూపొందించబడలేదని ముఖ్య మంత్రి చెప్పారు.

మియాజ్ వీర్ చౌకి తిరిగి భారతరక్షణ దళాల స్వాధీనం

69మంది పాకిస్థానీ సైనికులు ఖైదీలుగా పట్టుబడి

జైపూర్, నవం 18

రాజస్థాన్‌లోని జైసల్మీర్ జిల్లాకు చెందిన మియాజ్‌వీర్ చౌకి నుండి పాకిస్థాన్ సైనికులిక్కి భారత రక్షణదళాలు తరిమివేస్తే ఆచౌకిని తిరిగి ఆక్రమించుకున్నాయని ఈరాత్రి అధికారికవార్త ప్రకటించ బడింది.

ఈచౌకిని పాకిస్థానీలుయుద్ధ విరమణ తర్వాత ఆక్రమించుకున్నారు.

ఈ మియాజ్‌వీర్ చౌకి స్వాధీన చర్యలో 69గురు పాకిస్థానీ సైనికులు ఖైదీలుగా పట్టుబడ్డారు. కొందరు పాకిస్థానీయులు చనిపోయారుకూడా. మన రక్షణ దళాల కేమీ నష్టము వాటిల్లలేదు.

గవర్నర్ల సమావేశం:

సహాయక రాజ్యాల వాగ్దానాల వాయిదావల్ల తీవ్ర ఆర్థికక్లిష్టత

ఆర్థిక మంత్రి టి. టి. కె. వివరణ: ఆహార దిగుమతులను తగు మోతాదులో తప్పించుకో లేక పోవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, నవం 18

మనదేశం ఆర్థిక క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటూ వుంది, అయినా తాను అంతగా ఆందోళన చెందడంలేదని, కాని ఈ సమయానికి ఆర్థిక సహాయం అందజేయవలసిన విదేశాలు తమ సహాయాన్ని కాస్కాలికంగా అందించకపోవడం ఈ క్లిష్ట పరిస్థితి మరింత విషమింపచేసిందని. తత్ఫలితంగా విదేశ మారక ద్రవ్యం స్థితి ఏమీ బాగులేదని నేడు ఇక్కడ గవర్నర్ల సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

క్లిష్టంగా వున్న విదేశ మారక ద్రవ్యం స్థితి మన పరిశ్రమలపై దెబ్బ తీయగలదని, మన బడ్జెటు అంచనాలపై కూడా ప్రభావం చేయగలదని ఆయన హెచ్చరించారు.

రెండురోజులనుండి జరుగుతున్న గవర్నర్ల సమావేశం ఈ చివరిరోజు దేశంలోని ఆర్థిక-ఆహార పరిస్థితిని సమీక్షించిన తరువాత ముగిసింది.

ప్రస్తుతం దేశంలో ఆహార సమస్యను జాతీయ స్థాయిలో ఎదుర్కొని పరిష్కరించాలనీ, రాష్ట్రాలు-కేంద్ర ప్రభుత్వం మధ్య మరింత సమన్వయం అవసరమని ఈ సమావేశం నిర్ణయించింది.

నేటి సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తూ తమ రష్యా పర్యటన ప్రస్తావన తీసుకవచ్చారు. రష్యా ప్రభుత్వం భారతదేశానికి అన్ని రంగాలలో సహాయంచేయడానికి సిద్ధంగా వుందని, ఈ విషయం ఎంతో హర్షణీయం అని ఆయన రష్యాను ప్రశంసించారు.

ఆర్థిక క్రమశిక్షణ

ఈ విషమ పరిస్థితుల్లో రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణను మరింతగా పాటించి ఖర్చును తగ్గించుకొని పొదుపుచేయడం అవసరం. ఆత్మగౌరవం వున్న భారత దేశం సాధ్యమైనంతవరకు తనకు అండబాటులో వున్న వనరులపై ఆధారపడి వ్యవహరించాలని ఆర్థిక మంత్రి రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఆహార మంత్రి ప్రసంగం

ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆహార సమస్యపై జరిగిన చర్చను ప్రారంభిస్తూ దేశంలోని తీవ్ర ఆహార ధాన్యాల కొరత వలనున ఎదుర్కొవానికి రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ బలంతో వ్యవసాయ కార్యక్రమాలను జయప్రదంచేసేట్టు గవర్నర్‌లు చూడాలని అన్నారు.

ఈ సంవత్సరం వానలు ఎక్కడా క్రమంగాకురవకుండా పోయినందువల్ల ఆహార పరిస్థితి తప్పకుండా ఇబ్బందికరంగావుంటుంది. ఖరీఫ్ పంటలు బాగానే దెబ్బతిన్నాయి. రాబీ పంటలు కూడా చాలావే చెడిపోయాయి-ఫలసాయం తక్కువగావచ్చే సూచనలు వున్నాయని ఆహార మంత్రి స్పష్టపర్చారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొవానికి ఇంతకు పూర్వం రాబీపంటలు పండించనిచోట రాబీ పంటలనుపెట్టి, ఎక్కడైతే నీరు అందుబాటులోవుందో ఆ ప్రాంతాలలో అదనముగా వేనివి పంటలువేసి ధాన్యం కొరతను తీర్చే ప్రయత్నం జరుగగలదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఇవేకాకుండా మరో ముఖ్యమైన చర్యగా, బంగాళా దుంపలను ఇంకా ఇతర దుంపలను సాధ్యమైనంత ఎక్కువగా పండించాలని అనుకుంటున్నారు. ఈ పథకాలన్నీ అమల్లోకి వచ్చినా విదేశాలనుండి ఎక్కువ మోతాదులోనే ధాన్యాన్ని దిగుమతి చేసుకోవలసి వుంటుంది.

వర్షాభావంవల్ల కొన్ని ప్రాంతాలలో ప్రాగేనీటి సమస్య కూడా ఉత్పన్నమైనది. అయా ప్రాంతాలలో మంచినీటిని నిలువచేసి ప్రజలకు సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అలాగే పశుగ్రాసం కొరత కూడా ఒక సమస్యగా మారింది. లభించిన తోట పశుగ్రాసాన్ని నిల్వచేయడం జరుగుతుందని ఆహార మంత్రి చెప్పారు.

ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రాంతీయ అవసరాలను జాతీయ అవసరాల నిమిత్తం తగ్గించుకోవాలి. ఆహార సమస్యకు జాతీయ స్థాయిలో ఎదుర్కొనే అవసరం వుంది. దేశంలోని ధనికులు సాధ్యమైనంతవరకు ఆడంబరాలను తగ్గించుకొని, ఆహార ధాన్యాలను అధికంగా వాడుకోకుండా ప్రజలకు ఆదర్శంగా వుండాలని వారు విజ్ఞప్తి చేశారు.

గవర్నర్ల విజ్ఞప్తి

ఆ తరువాత జరిగిన చర్చలో గవర్నర్లు పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎరువుల సరఫరా, మంచి విత్తనాలు, పంపింగ్ సెట్టులు, రైతుకు ఇతర అవసరాలను ప్రభుత్వం గమనించి సహాయం చేయాలని అధిక సంఖ్యలో గవర్నర్లు విజ్ఞప్తి చేశారు.

శ్రీ అశోక్ మెహతా ప్రసంగం

సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా కూడా ఉపన్యసించారు. ప్రస్తుత విదేశ మారక ద్రవ్యం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొవాలంటే దిగుమతులను తగ్గించుకొని, వాటి బదులు దేశీయ సామగ్రులను వినియోగించుకోవాలి. ఎగుమతులను ప్రోత్సాహించాలి. బంగారం కాండ్ల పథకాన్ని ప్రజల్లో వ్యాపింపచేయాలని, దేశంలోని మహత్తరమైన ప్రజాశక్తి ఈ కష్టాలను తప్పకుండా పరిష్కరిస్తుందని శ్రీ మెహతా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సమావేశానికి రాష్ట్రపతి అధ్యక్షత వహించారు. ఉపరాష్ట్రపతి ప్రధాన మంత్రి కూడా సమావేశానికి హాజరైనారు.

వద్రాస్ సమాశోధికర్మాగారం ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, నవం 18

మద్రాసులో సంయుక్త ప్రాతిపదికపై 24 కోట్ల పెట్టుబడి వ్యయంతో నూనె శుద్ధి కర్మాగారము ఏర్పాటు నిమిత్తము భారత ప్రభుత్వము ఈవేళ నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ అమెరికన్ ఆయిల్ కంపెనీలతో ఒప్పందము మీద సంతకాలు చేసింది. ఈ నూనె శుద్ధి కార్మాగారానికి ముడి నూనె సప్లయిచేసే బాధ్యత కూడా ఆకంపెనీలదే.

తొలుత ఈ కర్మాగారములో 2.5 మిలియన్ టన్నుల నూనెల ఉత్పత్తి అవుతుంది. 1968 సంవత్సరము తొలి మూడు నెలల్లో నూనె శుద్ధి కర్మాగారము పని ప్రారంభిస్తుందని తెలుస్తున్నది.

మద్రాసుపట్టణానికి ఒక ఫెర్టిలైజర్ కర్మాగారాన్ని గుజరాత్‌లో ఒక పెట్రోకెమికల్ యంత్రాగారాన్ని ఏర్పాటుచేసే విషయమైకూడా అమెరికన్ అంతర్జాతీయ ఆయిల్ కంపెనీలతో చర్చలు కొనసాగుతున్నాయి. భారత ఆయిల్ కంపెనీ కూడా ఈ కర్మాగారాల నిర్మాణ నిర్వహణలో పాల్గొంటుంది.

హిందూ మహాసముద్రములో సైనిక స్థావరాలకు భారత వ్యతిరేకత

రాజ్యసభలో శ్రీ దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 18

హిందూమహాసముద్రంలో బ్రిటన్-అమెరికా దేశాలు నెలకొల్పాలనుకుంటున్న సైనికస్థావరాన్ని నిర్మించనీకుండా భారతదేశం అన్ని విధాల వ్యతిరేకించగలదని నేడు రాజ్యసభలో విదేశవ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

హిందూ మహాసముద్రప్రాంతంలో సైనికస్థావరాలనిర్మాణంపట్ల మొదటి నుండి భారతప్రభుత్వవిధానం తీవ్రముగా వ్యతిరేకిస్తున్నదని ఆయన స్పష్టపరిచారు.

బ్రిటిషుప్రభుత్వం హిందూ మహాసముద్రంలోని కొన్నిదీవులలో పరిపాలనను స్వాధీనంచేసుకొని సైనిక స్థావరాలను నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పబడుతున్న వానినిబట్టి నేడు రాజ్యసభలో శ్రీ గుజాల్ ఒక శాల్ అటెన్షన్ తీర్మానం ప్రవేశపెట్టాడు. దానిగురించి శ్రీ దినేష్‌సింగ్ పై ప్రకటన చేశారు.

శ్రీమతి విజయలక్ష్మి మ్యూనిచ్ పయనం

పశ్చిమబెర్లిన్, నవం 18

భారతప్రధాని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రత్యేక ప్రతినిధిగా శ్రీ మతి విజయలక్ష్మి నేడు పశ్చిమ బెర్లిన్ మేయర్ విల్లిబాంట్‌ను కలిసి భారత దేశ ప్రస్తుతపరిస్థితుల్ని గురించి వివరించింది.

శ్రీమతి పండిట్ తనఐరోపా పర్యటనలో ఒక్కరోజుమాత్రం పై బెర్లిన్‌కు విచ్చేసింది. శ్రీమతి పండిట్ నిన్న పశ్చిమజర్మన్ అధ్యక్షుడు హెచ్. లూబ్కేతో చర్చించింది.

నేడు శ్రీమతి పండిట్ విమానంలో మ్యూనిచ్‌కు వెళ్ళింది-

జవాన్ల కుటుంబాలకు సంక్షేమ కల్పన

రాష్ట్ర ఎన్.సి.సి.వ్యవస్థ బాధ్యత వహిస్తున్నదని ఏర్ కమెడోర్ చాంద్ వివరణ

హైదరాబాద్, నవం 18

ఇండో-పాక్ యుద్ధంలో చనిపోయిన, గాయపడిన జవాన్ల కుటుంబాలకు సాయపడి సంక్షేమ సౌకర్యాలు సమకూర్చే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ఎన్.సి.సి. యూనిట్లు చేపట్టి నిర్వహిస్తున్నాయని ఈ జవాన్ల కుటుంబ సంక్షేమ సౌకర్యకల్పనను విజయవంతముగా నిర్వహిస్తే ఎన్.సి.సి. వ్యవస్థ జవాన్లకు ఆపారంగా తోడ్పడినట్లేనని రాష్ట్రడైరెక్టర్ ఏర్ కమెడోర్ ఎ. కె. చాంద్ నేడు తెలియపరిచారు.

కేడెట్ల బృందాలు ప్రతి జవాను కుటుంబాన్ని కలుసుకొని వారికి చెల్లించబడవలసిన పించను చెల్లించడం గ్రాట్యూటీ ఇతర సౌకర్యాలు అందజేయడం వారికిరావలసిన పనులు చేసిపెట్టడం జరుగుతున్నదని మారుమూలగ మాలకు కూడా కేడెట్లు వెళ్ళుతున్నారనీ ఆయన చెప్పారు.

ఎన్.సి.సి. రాష్ట్రంలో పాల్గొంటున్న ప్రగతిని సమీక్షిస్తూ ఏర్ కమెడోర్ చాంద్ ఇకపై కేవలవిద్యాసాలు వరకే కాక ఆయుధ శిక్షణకు కూడా కేడెట్లు తరిఫీదు ఇవ్వబడుతారన్నారు దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఏర్ మెడికల్ యూనిట్ అను కొత్త యూనిటును ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయబోతున్నామనీ అగ్ర స్థావరాల్లో పోరాటమందు మృతులైనవారిని గాయపడిన వారిని సైనిక శిబిరాలకు చేరవేసేందుకు ఈ యూనిట్ చిన్న చిన్న విమానాలను వాడుకచేస్తుందనీ ఏర్ కమెడోర్ చాంద్ తెలిపారు.

నాగార్జునసాగర్‌లో ఏర్ వింగ్ సాంకేతిక విభాగం ఏర్పాటు చేసే తలంపు ఉన్నదని కూడా రాష్ట్ర ఎన్.సి.సి. డైరెక్టర్ చెప్పారు. వచ్చేఏప్రిల్ నుండి అగ్నిలిరీ కేడెట్ కోర్ రద్దవుతుంది. దాని స్థానే ఎన్. సి. సి- జూనియర్ విభాగం విస్తరించబడుతుంది-

పేఫాలోని సైనిక యూనిట్లకు అనుబంధించి దేశంనుండి వందమంది పైగా ఎన్. సి. సి. కేడెట్లు పనిచేస్తూ వారిలో కలిసిఉండి సైనిక విభాగాల నిర్వహణ వ్యవహారాల్లో అనుభవంపొందుతున్నట్లు రాష్ట్ర ఎన్. సి.సి. డైరెక్టరు తెలియజేశారు.

సంసిద్ధతా పథకంక్రింద రాష్ట్రములో 4 వేల మంది ఎన్. సి. సి. వారు శిక్షణ పొందారనీ ఈ రంగంలో పంజాబ్ తర్వాతి స్థానము ఆంధ్రప్రదేశ్ దేనని ఆయన చెప్పారు. వీరికి ఇచ్చిన శిక్షణ మామూలు సైనికులకు ఇచ్చేశిక్షణ కేమాత్రం తీసిపోలేదన్నారు.

వచ్చే మార్చి ఆఖరునాటికి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నగరాల్లో ఎన్. సి. సి. 84 శిబిరాల్ని నిర్వహిస్తుందనీ 65 వేలమంది సీనియర్ - జూనియర్ కేడెట్లు పాల్గొనవలసి వుందనీ అంచనా వేయబడుతున్నదని ఏర్ కమెడోర్ వివరించారు.

గట్లు కేడెట్లనిభాగంలో ఫిగ్నల్స్, నర్సింగ్‌లలో శిక్షణ ఇవ్వబడుతున్నది. పౌర రక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యము చూపబడుతున్నదికూడా.

నవంబరు 21వ దేశమంతటా ఎన్. సి. సి. దినోత్సవం జరుగుతుంది. ఆరోజున పెరేడ్ మైదానంలో రాష్ట్ర ఎన్. సి. సి. విన్యాసం జరిగితీరుతున్నదని ఏర్పాటయింది. సమవాయాయుద్ధం, ప్రిల్లు, పౌరరక్షణ, సిగ్నల్స్ మున్నగునవి ఈసందర్భంగా ప్రదర్శిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వందనం స్వీకరిస్తారు.

గోవాలో బిర్లాల యాజమాన్యాన ఎరువులఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, నవం 18

ప్రముఖ అమెరికన్ సంస్థ మిశాగోలోని ఆర్మర్ కంపెనీతో కలిసి బిరా వర్గము యాజమాన్యాన గోవాలో ఫాస్ఫాటిక్ ఫెర్టిలైజర్ యంత్రాగారము ఒకటి ఏర్పాటుకాబోతున్నట్లు అధికారికవార్త తెలుస్తున్నది.

ఈ ఫెర్టిలైజర్ యంత్రాగారానికి సంబంధించిన ఒప్పందం వ్యవహారాలన్నీ ఇటీవల శ్రీ కె. కె. బిర్లా మిశాగో వెళ్ళినప్పుడు తీర్మానం చేసుకొని వచ్చారు

ఈ ఫెర్టిలైజర్ కర్మాగారము 1968 సంవత్సరం చివరి నూడు నెలల్లోగా నిర్మాణం పూర్తి అవుతుంది. ఏటా ఇందులో 3 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది ఈ ఫెర్టిలైజర్ల వల్ల దేశంలో అధికోత్పత్తి సాధించడమేకాక 20 కోట్లరూపాయల విదేశీమారకద్రవ్యం కూడా ఆదా అవుతుంది.

ఈ యంత్రాగారం విస్తరణకు కూడా ఆలోచనలువచ్చాయి.

బిర్లాపరిశ్రమల సలహాదారు శ్రీ డి పి. మందేలియా నేడు విలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ ఈ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ తొలిదశలో లక్ష 60 వేల టన్నుల నత్రజని ఎరువును యూరియారూపంలో తయారుచేస్తుందన్నారు ఈ కర్మాగారానికి అవసరమైన బెఫ్ శాను ముడిసరుకుగా సప్లయిచేయడానికి ఎస్సో ఆయిల్ కంపెనీతోకూడా ఒప్పందం కుదుర్చుకున్నట్లు శ్రీ మందేలియా తెలిపారు.

ఈకర్మాగారం నిర్వహణకు అవసరమయ్యే మూలధనం 26 5 కోట్లు అని అంచనా వేయబడింది-

సహాయ పునరుద్ధరణకు జపాన్ ఆలోచన

కలకత్తా, నవంబరు 18

భారతదేశానికి ఇచ్చే సహాయాన్ని కాస్కాలికంగా ఆపిన జపాన్ ప్రభుత్వంతిరిగిసహాయాన్నికొనసాగించుటకు ఆలోచిస్తున్నదని ఇండియా- పాకిస్థాన్ పోరాటం సందర్భంగా తీసుకున్న ఈ నిర్ణయం స్వతంత్రమైన దేశాని ఏ ఇతర దేశాల చెప్పుచేతలకు లోబడి కాదని భారత దేశములోని జపాన్ రాయబారి ఒకటాగాకి తెలిపారు.

జపాన్ ఆ తర్జాతీయ ఆహార కార్యాలకును ఏర్పరచ దలుస్తున్నదని గూడా తెలిపారు వీరు.

సింధుజలాల ఒప్పందం క్రింద పాకిస్తాన్‌కు చెల్లింపు

ఆపివేయాలని రాజ్యసభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబరు 18

దేశవిభజనకు ముందు మరియు తర్వాత ఇండియా పాకిస్తానులు చేసుకొన్న వివిధ ఆర్థిక ఒప్పందాల అనుసరించి పాకిస్తాన్ భారతదేశానికి చాలా చెల్లించవలసి ఉండగా సింధుజలాల ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌కు డబ్బు చెల్లించాల్సిన అవసరము లేదని ఈ చెల్లింపును ఆపివేయాలని నేడు రాజ్యసభలో పలువురుసభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

అస్సాం రైఫిల్దళం మీద నాగ దుండగుల అకస్మాత్తు దాడి

మణిపూర్‌లో జరిగి గె



హైదరాబాద్-ఎ

శనివారం నవంబర్ 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా॥, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె॥వా॥, 7-15సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 క్లాసికల్ నోట్: విలయవిద్వాంసుడు 7-45సుగం సంగీత్ 8-00 అం॥వా॥, 8-15 సంకీర్తనం, 8-30 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 తరుణ భారతి 1-30 అం॥వా॥, 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥, 2-00 సుగం సంగీత్ 2-10 ఉ॥వా॥, 2-20 చహల్ పహల్ 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె 6-00అం॥వా॥, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె॥వా॥, 7-15 దీక్షిత్‌రలు, 7-30 ప్రాంతీయ సేనా ప్రాముఖ్యము ప్రసంగము 7-45 నాటిక (విజయవాడ నుండి రిలే), 8-00 ప్రసంగం (హిందీ) 8-10 సుగం సంగీత్: 8-20 ప్రసంగం (ఉర్దూ)8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 శంకరరావ్ 8-55ప్రస్తుతాంశం, 9-00 అం॥వా॥, అన్నిటికీ తేడా, 9-30 అఖిలభారత అనులుచేసినట్లు॥కము అబ్దుల్ హలీం శాఫర్‌ఖాన్: సితార్ (ఢిల్లీ నుండి రిలే) 11-00 అం॥వా॥,11-05 ప్రసార సమాప్తి.

అంజయ్య, శంకర్ [illegible]

చటక్ నిపుణుల్, ఉందాబాద్,

హైదరాబాద్

(హైదరాబాద్ [illegible])

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

11-45 గాత్ర సంగీతం: విలయ విద్వాంసుడు 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-00 క్లారినెట్: విలయవిద్వాంసుడు 2-10 లలిత సంగీతం, 2-30 మండా సావిత్రీదేవి 3-30 హైదరాబాద్ ఎవలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె॥వా॥, 7-15 హైదరాబాదు ఎవలె, 8-00 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ 8-55 హైదరాబాద్ ఎవలె 9-15 అంగ్లములో, 9-30 హైదరాబాదు ఎ వలె 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా॥, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె॥వా॥, 7-15 సంగీత శిక్షణ: 7-30 పాలవెల్లి 8-00 అం॥వా॥, 8-15 హిం॥వా॥, 8-30 వి. లక్ష్మి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే), 1-00 తరుణ భారతి 1-30 అం॥వా॥, 1-40హిం॥వా॥ 1-50 తె॥వా॥, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం 6-00 అం॥వా॥, 6-05 పద్య పఠనము 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము (హైదరాబాద్ నుండి రిలే), 6-30 వ్యవసాయిక విషయాలు (హైదరాబాదు నుండి రిలే), 7-00 తె॥వా॥, 7-15 హైదరాబాదు వలె 7-30 ప్రాంతీయ సేనా ప్రాముఖ్యము ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే), 7-45 మహాకావ్యం రచన: కొవ్విడి రామం 8-00 కల్పిత 8-30 ఢిల్లీ నుండి రిలే 8-45 లలిత సంగీతం 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం॥వా॥, 9-15 అంగ్లములో, 9-25 విరామసంగీతము, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము అబ్దుల్ హలీం శాఫర్‌ఖాన్: సితార్ (ఢిల్లీ నుండి రిలే) 11-00 అం॥వా॥,11-05 ప్రసార సమాప్తి.

"అల్పాక్షరములలో అనంతార్థము"

ఆదర్శ కవిత్వ లక్షణంపై

డా॥ సి. నారాయణరెడ్డి అభిభాషణ

హైదరాబాద్, నవం 18

"అల్పాక్షరములలో అనంతార్థమును పొదిగింపగల్గినవాడే సమర్థుడైన కవి. ప్రతి శబ్ద బిందువులలోనూ ఒక భావ సముద్రమున్నప్పుడే అది పరిపూర్ణ ఆదర్శకవిత్వమనిపించుకుంటుంది. కవి స్వీయ ప్రతిభ కంటే అతని కవితా వస్తువునకు ప్రాధాన్యం లభిస్తేనే గాని ప్రాశస్త్యమైనా రాణించదు. అయితే ఎంతటి యదార్థమయినా శేవలము సూటిగా కాక అందుకు కొంత భిన్నముగానో ప్రకటలిగించటం ఉన్నత కవిత్వ లక్షణం. ఏమైనా నివరికి అదిమానవుని మేధస్సునుపరికించేదిగా కాకహృదయ వీణాతంత్రులను మీటేదిగా వుండాలనటము మాత్రం నిర్వివాదాంశం" అని డా॥ సి. నారాయణరెడ్డి గత మంగళవారంనాడు బ్రదుకాకళాశాల తెలుగు సారస్వత సమితికి ప్రారంభోత్సవము చేస్తూ అన్నారు. వ్యావహారికంగానిరాదారణకు గురైన కొన్ని పదాల్ని ప్రయోగిస్తూ వాటి పునరుద్ధరణకు కంకణం గట్టుకునే అనివేక వ్యర్థ ప్రయత్నాల్ని ఆయన గర్హించారు.

సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస్ తెలుగుభాషలో ప్రసంగించి శ్రోతల్ని ఆశ్చర్యచకితుల్ని చేశారు. మాతృభాషకదా అని తెలుగు పట్ల అశ్రద్ధ నిర్లక్ష్యం తగదు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లోని కళాశాలల్లో తెలుగే బోధన భాష కాలోతోంది. కాంట్రి తెలుగు భాషా పాండిత్యము సంపాదించటంలో ప్రత్యేకశ్రద్ధ అవసరము అని ఆయన విద్యార్థులను ఉద్బోధించారు.

శ్రీ ఎ. సూర్యనారాయణమూర్తి ప్రార్థన గీతంతో సభ ప్రారంభమైంది. సారస్వత సమితి తరపున అధ్యక్షుడు శ్రీ కె. పాండురంగయ్య ప్రధాన అతిథికి స్వాగత వచనం పలికారు. శ్రోతల కోరికపై డా॥ నారాయణరెడ్డి తాము ఇటీవల రచించిన గేయాల్ని కొన్నిటిని భావంగా గానం చేశారు. ఆయన [illegible] నైపుణ్యాలపై రాసిన పాటల్ని [illegible] కార్యక్రమము తరువాత కార్యదర్శి శ్రీ దాట్ల లక్ష్మీపతిరాజు కృతజ్ఞతాభివందనాలతో జాతీయ గీతాలాపనతో సభ సమాప్తమైంది.

సిమెంటు కంట్రోలు తొలగింపువల్ల ఎవరికీ ఇబ్బంది కలుగదు

కేంద్ర పరిశ్రమలమంత్రి టి. ఎన్. సింగ్ వివరణ

న్యూఢిల్లీ, నవం 18

వచ్చే జనవరి మొదటి తేదీ నుంచి సిమెంటుపై కంట్రోలు తొలగించినప్పుడు, ఏ బ్రాండు చేసే కొత్తసంపకము విధానము వల ఎవరికీ ఇబ్బంది కలగకుండానూ, ముఖ్య పరిశ్రమలకూ, ప్రాజెక్టులకూ, వ్యవసాయదారులకూ అవసరమైనంతగా సిమెంట్ సప్లయి అయ్యేలాగా, తగ్గజాగ్రత్త తీసుకోబడుతుందనీ, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎన్. సింగు తమ మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల సంఘములో తెలియజేశారు. సిమెంట్ ఉత్పత్తి చారులుకూడా వాడకము దార్లకు ఎలాటి ఇబ్బందీ కలుగకుండా జాగ్రత్త పడతామని వాగ్దానము చేసినట్లు శ్రీ సింగు చెప్పారు.

సిమెంటు ఉత్పత్తిని పెంచడములో [illegible] ప్రభుత్వం [illegible] సిమెంటు కార్పొరేషన్‌తోడ్పడగలదని ఆయన అన్నారు. ప్రయివేట్ రంగములో సిమెంటు ఉత్పత్తి పాలుగొ॥ ప్రణాళికా కాలములో కోటిమెట్రిక్ టన్నులు అదనముగా పెరుగుతుందనీ అశిస్తున్నారు. ఉత్పత్తి చారులు వారి మాట నిలబెట్టుకోకపోతే ఆ పనిచర్యలు తీసుకోడానికి శాసనపరమైన అధికారము ప్రభుత్వానికి ఉంది. దేశంలో మొత్తము ఉత్పత్తిలో సగముపరకు రక్షణ కార్యక్రమాల కోసము ఇతర కేంద్ర ప్రభుత్వావసరాల కోసము రాష్ట్ర ప్రభుత్వాల అవసరాల కోసము కేటాయిస్తారు.

సిమెంటు ధర వచ్చే ఏడాదినుంచి మెట్రిక్ టన్నుకి 18 రూపాయల చొప్పున పెంచాలని ప్రభుత్వము చేసిన నిర్ణయము, ఉత్పత్తి చారులతో ఒక అంగీకారము కుదిరిన మీదటనే అరిగిందన్నారు. ఉత్పత్తి చారులు దీనివల్ల లభించే లాభాలని ఒక ఏడాదిపాటు దీని ఇండ్ల రూపములో పంచలోనీ, చాన్సు పరిశ్రమాభివృద్ధికి వినియోగిస్తారనీ మాట ఇచ్చినట్లు చెప్పారు.....

రామదండు వారపత్రిక

మహబూబ్‌నగరం, నవం 18

మహబూబునగరంనుండి రామదండు అను దేవుని పేరుతో ఒక తెలుగు వారపత్రిక ప్రచురించ బడుచున్నది. ప్రథమ సంచిక నెహ్రూ జన్మదిన సందర్భముగ ఈనెల 14వ తేదీన వెలువడినది వెలుపర్తి శిభామణి దీని సంపాదకులుగా మన్నారు.

"ఆంతర్జాతీయ మార్కెటింగ్ పద్ధతులు"

శిక్షణ తరగతులకు

శ్రీ అశోక్ మెహతా ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, నవం 18

విదేశీ వాణిజ్య వ్యవహారాల భారతీయ సంస్థ ఇక్కడ మూడు వారాల పాటు అంతర్జాతీయ మార్కెటింగ్ పద్ధతులపై శిక్షణతరగతులనుఏర్పాటు చేస్తున్నది. ఈ కోర్సు ఈనెల 22 వ తేదీన ప్రారంభమవుతుంది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా దీనికి ప్రారంభోత్సవము జరుపుతారు. పరిశ్రమలు, వాణిజ్యరంగానికి చెందిన ప్రతినిధులు, ఎగుమతుల అభివృద్ధి సంఘాలు, ప్రభుత్వ వాణిజ్య, పబ్లిక్ సంస్థలకు చెందిన ప్రతినిధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమము క్రింద శిక్షణ పొందుతారు.

ప్రభుత్వ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు చెందిన 52 మంది నిపుణుల ప్రసంగాలతోపాటు గోష్ఠులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలలో ఇదిమూడవది. గత సంవత్సరంలో ఇటువంటివి రెండు కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడము జరిగింది.

భారత సహాయకదేశాల ప్రవర్తన

న్యూఢిల్లీ, నవం 18

ఇటీవలి ఇండియా-పాకిస్తాన్ పోరాటము తరువాత భారతసహాయక దేశాలు తాము ఇస్తామన్న సహాయాన్ని గూర్చి కొంత ఆలోచిస్తున్నాయని స్పష్టమైందని ఒక్క యునైటెడ్ స్టేట్సు మినహా మిగతా దేశాలు స్పష్టమైన కారణాల తెలుపలేదని నేడు లోకసభలో ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి బి. ఆర్. భగత్ తెలిపారు.

భారత ఉప రాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుసేన్ నెల్లూరు జిల్లాలోని కావలి విద్యోదయ కళాశాలను "అవహర్ భారతి"గా ఈనెల 14న ప్రారంభించారు.

జైసాల్మర్ సరిహద్దులో 30 మంది పాక్ సైనికులు హతం

భారతసైనికులచే 8 మంది పాకిస్తానీల పట్టుబడి

న్యూఢిల్లీ, నవంబరు 18

రాజస్థాన్‌లోని జైసాల్మర్ సరిహద్దులో సాధారణాలు ప్రాంతము నుండి పాకిస్తాన్ పొరబాటుదార్లు తొలగించడములో భారత సైనికుల చేతులలో ముప్పది మంది పాక్ సైనికులు హతమైనారు. 8 మంది పట్టుబడినారు. ఈ సంఘటన నవంబర్ 18 వ తేదీనజరిగింది

అధికారసమాచారాన్ని అనుసరించి భారత గస్తీ సైనికులలో ముగ్గురు చనిపోయారు పలుగురు గాయపడినారు. పాకిస్తానీల నుండి 15 పిడ్బ్లు టి ఫక్కు బదు తేలికరకం మెషీన్‌గన్‌లు పలు రైఫిళ్ళు పెద్ద మొత్తములో మందు గుండు సామగ్రి పట్టుబడినవి. సాధారణాలు ప్రాంతంపై విన్న పాకిస్తాన్ విమానం ఒకటిఎగిరింది; మరోపాకిస్తానీ విమానం ఫోటోలో స్థావరాలకి అగ్నేయంగా కాల్పించింది.

లాహోర్ సియాల్‌కోట్ మరియు అమ్మూ కాశ్మీర్ విభాగాలలో పాక్ సైనికులు యుద్ధవిరమణ ఉల్లంఘనలు జరుపుతున్నటులు వర్తమానము నిరంతరముగా అందినది. లాహోర్ విభాగములో పాక్ సైనికులు తమ పరిస్థితిని మెరుగుపరచుకొనవ ప్రయత్నిస్తున్నారు. బురిలా, ఫజిల్కా ప్రాంతాలపై రెండు మార్లు శాల్పుల జరిపారు. సియాల్‌కోట్ విభాగములో మధ్యరకము మరకుపాటులతో పాగోహాల్‌కు అగ్నేయముగా కల భారత స్థావరముపై శాల్పులు జరిపారు.

అమ్మూ కాశ్మీర్ రంగములో కార్గిల్ పూంచ్ మెంధార్‌గాలు తివిభాగాలలో పాక్ సైనికులు నిన్న శాల్పుల జరిపారు. నౌషేరా విభాగములో నొక పాక్ సైనికుని మన సభలు చంపాయి.

వారణాసిలో విద్యార్థుల హర్తాళం

విశ్వవిద్యాలయం పేరు మార్పుసమస్యపై

వారణాసి, నవం 18

బనారస్ హిందూ విశ్వవిద్యాలయాన్ని మదన మోహన మాలవ్యా విశ్వవిద్యాలయముగా మార్చమని రాజ్యసభ ఆమోదించిన బిల్లుకు వ్యతిరేకంగా నేడు ఇక్కడి విద్యార్థులు తమ తరగతులకు హాజరవకుండా హర్తాళాన్ని జరిపారు.

విద్యార్థులు ప్రధాన వీధులగుండా ఊరేగింపు తీసి విశ్వవిద్యాలయం పేరు నుండి హిందువు పేరును తీసివేయనివ్వమని నినాదాలు చేశారు. ఈ అంశంపై సమ్మెను నడుపుటకు గూడా నిర్ణయించారు. విద్యార్థుల ఉద్యమాన్ని అన్ని సంఘం హిందూ మహాసభ రామరాజ్య పరిషత్తు మరికొన్ని పోడ్ యూనియన్లు బలపరుస్తున్నాయి.

జాతీయ పొదుపు పథకము, బాలల దినోత్సవం

మంథెన, నవంబరు 18

మంథెన పంచాయతీసమితి అధ్యక్షుడు పొదుపు పథకాన్ని పురస్కరించుకొని 31 అక్టోబర్ నుండి 14 నవంబర్ వరకు చర్చాగోష్ఠి, నక్షత్రత్య, వ్యాసరచన పోటీలు నిర్వహించ బడ్డాయి. చివరిరోజు నెహ్రూ జన్మదినోత్సవ వందర్భాన బాలల దినోత్సవంకూడా జరుపబడి, స్థానిక జె. టి. ఎస్. పాఠశాలలో శ్రీ గులాం సమ్దాని, బి. డి. ఓ. అధ్యక్షతన ఒక సమావేశము ఏర్పరుచబడింది. ఈ సందర్భాన శ్రీయుతులు, విశ్వనాథరావు లోకే, టి. భూమయ్య, బి. అమ్మతరాజు, మహ్మద్ హుసేన్, కుమార్ ఎస్. సత్యనారాయణ అత్యవసర పరిస్థితి దృష్ట్యా పొదుపు పాధాన్యత, నెహ్రూ సిద్ధాంతాలపై ఆచరణాపక్షకతలను గురించి ప్రసంగించారు. బహుమతి ప్రదానము తరువాత అధ్యక్షులవారు దేశము ఎదుర్కొంటున్న తీవ్ర పరిస్థితుల దృష్ట్యా ప్రజలు ఎట్టి త్యాగాన్నైనా చేసేందుకైనా సిద్ధముగా ఉండాలని ఉద్బోధించారు.

శ్రీ నిజాముద్దీన్, ఎస్. ఇ. ఒ. వందన సమర్పణ చేశారు.

నందిపేటలో నెహ్రూ జయంతి

నిజామాబాద్, నవం 18

పంచాయితీ సమితి మాధ్యమిక పాఠశాల నందిపేటలో 14వ తేదీన విద్యార్థులు శ్రీ శే॥ పం. నెహ్రూ జయంత్యుత్సవసందర్భముగ పురస్కరించుకొని "బాలల దినం" పెద్దఎత్తున జరిపారు. కార్యక్రమమునకు శ్రీయుతులు కిష్టాగౌడు, (సర్పంచు, గ్రామ పంచాయితీ నందిపేట) అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. ఎ. నుర్రిహ్మాన్యం, బి. వి. ముఖ్య అతిథులుగా ఆహ్వానించబడినారు.

శ్రీ దేవిదాసరావు, (ప్రధానోపాధ్యాయులు) పాఠశాల ప్రణాళికా కార్యక్రమమును గురించి సంక్షిప్తముగా రిపోర్టును చదివి వినిపించారు బి. రాములు, వి. జయరాజ్ 6వ తరగతి విద్యార్థులు వరుసగా హిందీ, ఇంగ్లీషులలో ఉపన్యసించారు. శ్రీ టి. శ్రీధరరావు, సహోపాధ్యాయులు ఉపన్యసిస్తూ ఉపాధ్యాయుని సేవా ప్రాధాన్యమును ఉటంకించారు. నెహ్రూ ఆదర్శ జీవితమునుండి విద్యార్థులు గుణపాఠమును నేర్చుకొని భవిష్యత్తును జాజ్వల్యమానంగా తీసుకోవాలన్నారు. వారిలో మరుగు పడియున్న శక్తి సామర్థ్యాలను ఉద్దరించడంలో ఉపాధ్యాయుడు కాయకర్తల ప్రయత్నించాలన్నారు. తరువాత శ్రీ సయ్యద్ ఉమర్ హుస్సేన్ (దళపతి) అధ్యక్షులు విద్యాకమిటీ గారు ఉపాధ్యాయుల నిర్విరామ సేవను శ్లాఘించారు. పాఠశాలాభివృద్ధిలో గ్రామస్థులు, గ్రామపంచాయితీ వారు విద్యాకమిటికి అండదండగా నిలిచి సహాయపడ వలసినదిగా తెలిపారు.

శ్రీయుతులు కె. ఎ. నుర్రిహ్మాన్యం గారు ఉపన్యసిస్తూ ఉపాధ్యాయులు పాఠశాలాభివృద్ధిలో ప్రదర్శిస్తున్న సేవలను అభినందించారు. గ్రంథాలయము నుద్ధరించి తగినపుస్తకాలాందారము సమకూర్చు అంశము పై మాట్లాడుచుతామా తగిన సహాయము చేయగలమనియు, చట్టరీత్యా గ్రామ పంచాయితీమండి గూడా సహాయము పొందవచ్చునని తెల్పారు. ముఖ్యముగా పాఠశాలనుండి "విజ్ఞానవల్లరి" పత్రిక మాసపత్రిక వెలువరించడంలో ఉపాధ్యాయుల శ్రద్ధను, విద్యార్థుల ఉత్సాహాన్ని చాలా అభినందించారు.

ఆనాటి రాత్రి విద్యార్థులచే "దిద్దుబాటు" నాటిక "భగవద్గీత లలో చాయి-కాఫీ-ఉప్మాలు ప్రహసనాలను ప్రదర్శించారు.

శ్రీ కిష్టాగౌడుగారు తమ అధ్యక్షోపన్యాసములో పాఠశాలాభివృద్ధిలో గ్రామస్థులందరు సాయపడాలని తెల్పారు.

శ్రీ నుర్రిహ్మాన్యం బహుమతి వితరణ గావించారు.

సికిందరాబాద్ కంటోన్మెంటు ప్రాంతంలో క్రొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, నవం 18

కంటోన్మెంట్ ప్రాంతలోనూ, ఆ పరిసర ప్రాంతాలలోనూ ప్రజల, సౌకర్యార్థం కంటోన్మెంట్ ప్రాంతంలో బొల్లారమ్ బజారుకు సమీపంలో చర్చిదగ్గర క్రొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయం ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యాలయాన్ని హైదరాబాద్ టెలిఫోన్ శాఖకు అనుబంధిస్తారు. ఈకార్యాలయాన్ని 1966ఫిబ్రవరిలో ప్రారంభిస్తారు. ఇక్కడ నుంచి కనక్షనులు కావాలనికోరే చందాదారులు వెంటనే టెలిఫోన్ జిల్లా మేనేజరుకు (కందస్వామి వీధి, హైదరాబాదు-33) కు దరఖాస్తులు పంపుకోవాలి.

యు. ఎస్. రాగి ఎగుమతులు

ప్రపంచ వ్యాప్తముగా కొరత ఉన్న కారణముగా అదుపు చేయబడుతాయట

వాషింగ్‌టన్, నవంబరు 18

ప్రపంచ వ్యాప్తముగా రాగికొరత ఉన్నందున యునైటెడ్ స్టేట్సు తన నిల్వలనుండి 2 లక్షల టన్నుల రాగిని క్రమబద్ధముగా విడుదలచేయనున్నదని యు. ఎస్. రక్షణశాఖ కార్యదర్శి రాబర్టు మక్నామారా పత్రికటించాడు. యు.ఎస్. రక్షణశాఖ రాగి అవసరాలు 1965 మరియు 66 లో మారు శాతం పెరుగ గలవన్నారు. యునైటెడ్ స్టేట్సు బయటి దేశాలకు ప్రధాన రాగి కంట్రోలు చేయబడుతుందని గూడా తెలిపారు.

నేపాల్ రాజదంపతుల భారత దేశ పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 18

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని నేపాల్ రాజదంపతులు ఈనెల 25 వ తేదీ నుంచి వచ్చేనెల 18వ తేదీవరకు భారత దేశములో అధికారికంగా పర్యటన జరుపుతారు.

చెరకు పంటకు పచ్చిరొట్ట ఎరువు

పచ్చిరొట్ట ఎరువుద్వారా చెరకు తోటలకు ఎటువంటి లాభములు కలుగుతుందో పరిశోధన ద్వారా కనుగొనబడింది. చెరకుపండే ప్రధాన రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, పంజాబ్, బీహార్‌లో పచ్చిరొట్ట ఎరువుగా జనుమును వేయడంవలన చెరకు కు 37 నుండి 40 శాతం వరకూ ఎక్కువ పంటనిచ్చిందిఈ ఫలితాలనుబట్టి చెరకుపంటకు పచ్చిరొట్ట ఎరువుద్వారా లాభం కలుగుతుందని నిర్ణయించబడింది.

ఒక పరిశోధనలో భూమిపైపుండే జనుమునకోసి సమాన విస్తీర్ణము గల నేలలో కప్పిపెట్టారు. ఆతరువాత ఈ రెండు చెళ్ళలోను చెటకుపంట వేసినప్పుడు ఇచ్చిన ఫలితాలు కూడా ఇదుమించుగా భూమిపైన పుండే ఆకులు, రెమ్మలు, రొట్ట ఎంత బలిష్టమైనవో, భూమిలోపల పుండే మొళ్ళు వేళ్ళు ఇంచుమించుగా అంతేలాభాన్నిచ్చాయన్నమాట. అనగా, ఎరువులై పచ్చిరొట్టను పెంచి పుడు పైరొట్టను కోసుకొని, భూమిలోపలి వేళ్ళు మొదలైనవాటిని ఎరువుగా వదిలినా ఇదుమించుగా 50 శాతము లాభాన్ని పొందవచ్చునన్నమాట.

ఒక్క వేళ్లు మొదలయిన వాటినే ఎరువుగా వుపయోగించి, పై భాగాలను పశువుల మేతకు వుపయోగించడము లాభదాయకమా అనే విషయముపై ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నాయి.

ఉత్తర హిందూ దేశములో జరిపిన పరిశోధనలద్వారా ఈ క్రింది విషయాలు విశదమౌతాయి.

పచ్చిరొట్ట ఎరువుద్వారా చెరకు ఎక్కువ పంటను ఇస్తుంది; కాని, రసాయనికపు చెరువులద్వారా మనము పరభరా చేయగలిగినంత నత్రజనిని, కర్బనమును దీనిద్వారా పరభరాచేయలేము. చెరకు పంటను వేయకాని, ముందు భూమిలో వేసిన పచ్చిరొట్ట, కాయ ధాన్య పుపంటల వేళ్ళను మొళ్ళను భూమిలోవదలి, పైరొట్టను, కాయధాన్యములను మనము ఉపయోగించుకొనడంవలన ఆర్థికముగా ఎక్కువ లాభము పొందవచ్చును. ఈవిధముగా వచ్చిన లాభములో కొంత భాగమును రసాయనికపు చెరువులను కొనడానికి వినియోగించినట్లయితే ఇతోధికముగా చెరకు పంటను పండించడానికి వీలవుతుంది.

అయితే, ఈపద్ధతివలన భూమిలోని సేంద్రియ పదార్థముల పరిమాణము తగ్గిపోతుందని కొందరు వాదిస్తారు. కాని, రసాయనికపు ఎరువులను దీర్ఘకాలము వాడి, చేసిన పరిశోధనల ద్వారా చెరకుపంటను వేసే భూమిలో ఈ పద్ధతివలన సేంద్రియ పదార్థాలు తగ్గిపోవని నిరూపించబడింది.

(ఐ. సి. ఎ. ఆ)

రాష్ట్రంలో వాల్గు సర్వేలు

ప్రణాళికా బృందం పరిశోధనా కార్యక్రమ సంఘం వారిచే

హైదరాబాదు, నవంబరు 18

ప్రణాళికాబృందంవారి పరిశోధనా కార్యక్రమసంఘంవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్గుసర్వేలను జరుపనిశ్చయించారు.

పరిశోధనా కార్యక్రమ సంఘము ప్రణాళికబృందంవారి ముఖ్యనివాసం నవ కార్యక్రమము వల్ల ఎంతలాభము చేకూరునని అంచనా వేయుట కార్యక్రమ నిర్వహణలో యం॥కాంగ విషయంలో సామాజిక సాంస్కృతిక దృష్ట్యా ఉత్పన్నమగు సమస్యలను అవగాహనచేసికొనుట వీరి ముఖ్య విధులు.

వీరు ఈ రాష్ట్రంలో చేయదలచిన వాల్గు సర్వేలలో మొదటిది భూసంస్కరణలను అమలులో పెట్టుట ఈపని వాల్తేరు ఆంధ్రవిశ్వవిద్యాలయ వాణిజ్యశాస్త్ర ఆచార్యులు డాక్టరు జి. పార్థసారథికి అప్పజెప్పబడింది. రెండవది పబ్లిక్ రంగంలోని ఉద్యమాల్లో నిపుణుడిటి. దీనివిషయమై ఉస్మానియా విశ్వవిద్యాలయ బిసినెస్ మ్యానేజ్‌మెంటు శాఖ రీడరు శ్రీ లక్ష్మీనారాయణను ఒక నివేదికను తయారు చేసి సమర్పించమన్నారు. మూడవది ఆంధ్రప్రదేశ్‌లోని కొండజాతులవారి సంస్కృతిలో అప్పుడప్పుడు వచ్చిన మార్పులు వారి ఆర్థికాభివృద్ధి దీని విషయమై భారతీయ ఆర్థిక సమాజ డైరెక్టరు ఆచార్య యస్.ఎ. అయ్యరు పరిశోధన జరపనున్నారు. అతడు గుంటూరు విజయవాడ పారిశ్రామికవాడలో కార్మిక మార్కెట్టు సర్వే పథకము. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ డాక్టరు డి.యల్. నారాయణ ఈ సర్వేను జరిపిస్తారు.

మాస్కో పర్యటనకై

ఆర్థిక మంత్రి ప్రకటనకు అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబరు 18

తమ సోవియట్ పర్యటననుగూర్చి ఆర్థిక మంత్రి కృష్ణమాచారిని లోకసభలో ప్రకటన చేయవలసినదిగా నేడు సభ్యులు కోరగా తిరిగి చేస్తామని కొంత వ్యవధిని కోరారు.

శ్రీ కృష్ణమాచారి లోకసభలోకి రాగానే సభ్యులు హర్షధ్వానాల చేసి ఈ అభ్యర్థన చేశారు.

ప్రముఖ ప్యాలెస్ యొక్క అందమైన వస్త్రుల సేకరణ

సేకరణదార్లు తప్పక సేకరించండి

ఆబిడ్ రోడ్, మూసాబిల్డింగ్‌లో

1965 నవంబర్ 21, 22 తేదీలు

2 రోజులు గొప్ప వేలం

నేడు, రేపు ఉ॥ 9-00 నుండి రాత్రి 9-00 గంటల వరకు తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్

మూసా బిల్డింగ్ ప్రాంతి

ఆబిడ్ రోడ్, హైదరాబాద్ (అం.ప్ర.)

ఫోన్: 41849

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీస్

దిగువ సుదాహరించిన పనికి (యీ కార్యాలయంలో 16-11-65కు అందజేయవలసియున్న) టెండర్లు ఆహ్వరుకోబడినవి. 29-11-1965 కు పొడిగించబడింది. టెండర్లు 29-11-65 మధ్యాహ్నం 18-0 గం॥ వరకు తీసుకొని అదేరోజు సా॥ 15-0 గం॥ తెరవబడును.

మెట్టుగూడ :- ఎస్ అండ్ టి వర్క్‌షాప్- గ్రౌండ్ ఫ్లోర్‌లో అదనపు ఆఫీసు వసతి మరియు మొదటి ఫ్లోర్‌లో ప్రొడక్షన్ కంట్రోల్ ఆఫీసు ఏర్పాటు.

చిట్ టెండరు నోటీస్

దిగువ సుదాహరింపబడిన పనులకై రిజిస్టరు చేయబడిన మొదటి తరగతి కంట్రాక్టర్లవద్ద నుండియు ప్రసిద్ధ భవన నిర్మాణ సంస్థలనుండియు సీలువేయబడిన టెండర్లు ది. 30-11-65 పగలు 8 గంటలవరకు అంగీకరింపబడును. టెండర్లు అంగీకరింపబడిన దినమునే పగలు 8-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్లు యిచ్చిన వారినే అధికారమునొందిన వ్యక్తులు టెండర్లు తెరువబడు సమయమున హాజరుకావచ్చును.

క్రమ సంఖ్య	వివరములు	కంట్రాక్టు పరిమితి	ధరావతు విలువ	ఎగుమతి కాండు నిర్వహించవలసిన అనుభవపు విలువ	సెక్యూరిటీ విలువ	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంటు విలువ	టెండరు డాక్యుమెంటు విక్రయించు తేదీ	టెండరు విలువతో సహా టెండర్లు అంగీకరించిన తేదీ
1.	ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజికై-పోస్టు గ్రాడ్యుయేటు కోర్సుకై ఒక భవనము నిర్మించుట.	రు.	రు. 2677/-	—	6 నెలలు	రు. 11-22	18-11-65 నుండి 25-11-65	28-11-65
2.	ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి గృహం కేంటీనుకై ఒక భవనము నిర్మించుట.	,,	3462/-	—	,,	12-24	,,	,,

(1) ప్లానులతోను స్పెసిఫికేషనులతోనవా టెండరు డాక్యుమెంట్లు ఈ దిగువ సుదాహరింపబడిన కార్యాలయమున పనిచేయు దినములందు నియమిత విలువను చెల్లించి పొందవచ్చును.

(2) ధరావతు విలువ బ్యాంకు డ్రాఫ్టు రూపమున యూనివర్సిటీ ఇంజినీర్ గారి పేర చెల్లించవలయును.

యూనివర్సిటీ ఇంజినీర్

యూనివర్సిటీ బిల్డింగ్ డివిజను

ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ ఎ. పి.

వేలం ప్రకటన

హైదరాబాద్-9 ఉప్పల్ రోడ్, రీజనల్ రిసర్చ్ లేబొరేటరీ ఆవరణలో 20-11-1965 శనివారం ఉ॥ 11-0 గం॥ కరల్ మార్టింగ్ మిషిన్, లేత్ భాగములు బాటన్ లింటర్స్, జనరేటర్లు ఆక్సిజన్/ నైట్రోజన్ ప్లాంట్, మోటార్ సై

—మా సినిమా ప్రతినిధి—

నగరంలో తొలిబాలల చిత్రం 'ఎర్రగులాబీ' ముహూర్తోత్సవం

నగరంలో తొలి బాలల కథా చిత్రం రచయిత దాసరి "ఎర్రగులాబీ" ముహూర్తోత్సవం నెహ్రూ జయంతి-బాలల దినోత్సవం అగు నవంబరు 14వ తేదీ ఉదయం సదరన్ మువీటోన్ స్టుడియోస్‌లో జరిగింది. పూజా మందిరం సెట్ మీద శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం తొలి పాటులో వెల్వులాయిడ్ పై శ్రీ ఎక్కించబడింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి శ్రీమతి స్విచాన్ చెయ్యగా సదస్సు శ్రీ చిట్టూరి వి. వాగయ్య క్లాప్ కొట్టారు. అనంతరం శ్రీమతి జి. సరళమ్మ, దేవీవిజయ కుమారి, విజయశ్రీలతో కొన్ని సన్నివేశాలను దర్శకుడు శ్రీ ఆమంచర్ల శేషగిరిరావు చిత్రీకరించారు.

బాలల మనస్తత్వాన్ని బాలలకోసం ఉద్దేశించి చిత్రీకరించనున్న ఈ "ఎర్రగులాబీ" సంభాషణలు శ్రీ గోల్లపూడి మారుతీరావు రాశారు. ఇందులో కరడుగట్టిన పశుమొరటు వ్యక్తిగా శ్రీ ఎస్. వి. రంగారావు, ఆ పాత్రలో మానవతావాదాన్ని ఉదయింపజేసిన పేద బాలికగా దేవీప్రసన్న, పెద్ద అమ్మాయిగా శ్రీ గుమ్మడి, ఆయన భార్యగా శ్రీమతి జి. సరళమ్మ, వీరికి గల కుంటి పిల్లగా దేవీ విజయకుమారి నటిస్తారు. మరో బాలికగా దేవీశారద, రాజబాబు, నూతన నటుడు విజయశ్రీ కూడా ఈ చిత్రంలో నటిస్తారు. నాగయ్య బాలల మన స్తత్వమెరిగిన ఉపాధ్యాయుడుగా నటిస్తారు. రమణారెడ్డి కూడా ఖుష్ అయ్యారు. ఆరుద్ర శ్రీ వ్రాసిన రెండు పాటలు రికార్డయినాయి. ఆ రేయ, సి. నారాయణరెడ్డి, దాశరథి కూడా మరికొన్ని పాటలు వ్రాస్తున్నారు.

ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న శ్రీ ఆమంచర్ల శేషగిరిరావు డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి "పెళ్ళిపిలుపు" కౌసల్యా ప్రొడక్షన్స్ వారి "సువ్వి సేవా", ఒకమలయ చిత్రం. మరో కన్నడ చిత్రాలకు దర్శకత్వం వహించి ఉన్నారు ఈ చిత్రం ఆయన అరవ చిత్రం. సంగీతం ఎస్. రాజేశ్వరరావు, అర్టు కె. ఎస్. మూర్తి, శ్రీమతి అనిల్ కుమార్ మిశ్రా. నిర్మాని శ్రీ కె. ఎల్. చౌదరి. మార్చిలో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాత తలపెట్టారు.

ముహూర్తోత్సవం నిమ్మట రెండు దినాలుపాగిన 'ఎర్రగులాబీ' షూటింగ్ వచ్చే నెలలో కొనసాగుతుందని తెలుస్తున్నది.

బెంగాలీలోకి 'పాండవ వనవాసం'

బెంగాలీ కథలను ఎరువు తెచ్చుకొంటున్న తెలుగు ఫిలిం పరిశ్రమ నుండి తొలిసారిగా మాధవీ ప్రొడక్షన్స్ వారి 'పాండవ వనవాసం' బెంగాలీ భాషలోకి పరివర్తింపబడింది. ఈ "పాండవేతర వనవాసాన్ను ఈనెలాఖరుకు విడుదల చేస్తారని బెంగాలీ అభిరుచులకు అనుగుణంగా కొంత నిడివితగ్గించి భీముని శవధానికి చెందిన రెండు పద్యాలలో సహో హేమంతకుమార్ మున్నగువారు పాడిన పాటలతో బెంగాలీ పరివర్తను జరిగిందని నిర్మాత శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు చెప్పారు. 'పాండవ వనవాసం' తమిళంలోకి డబ్ చేయబోతున్నామని హిందీలోకి డబ్ చేసేఉద్దేశం కూడా ఉందని ఆయన అన్నారు.

కన్నడ చిత్రంలో గీతాంజలి నృత్యం

తమిళ చిత్రం ద్వారా రంగంలో ప్రవేశించి క్రమంగా తెలుగు చిత్రాల్లో స్వల్పగ్లామర్ పాత్రల నుండి హీరోయిన్ పాత్రి వరకూ పెరిగి వచ్చి హిందీ రంగంలో కూడా పరిచయమైన గీతాంజలి నగంలో తయారవుతున్న బలరాము పిక్చర్స్ వారి కన్నడ చిత్రంలో తొలిసారిగా గెస్టు ఆర్టిస్టుగా ఒక నృత్య సన్నివేశంలో పాల్గొన్నది. నృత్య దర్శకుడు కె. ఎస్. రెడ్డి. గీతాంజలి తెలిపిన నృత్య ఘట్టం సదరన్ మూవీటోన్ స్టుడియోస్‌లో రెండు దినాలు చిత్రీకరించారు. త్వరలోనే పరకూ పాగే ఈ షెడ్యూలులో చిత్రం ఇన్‌డోర్ దృశ్యాలన్నీ పూర్తి చేయబడుతాయని దర్శకుడు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు తెలిపారు. 'బతుకు తెరువు' తెలుగు చిత్రం ఈ కన్నడ చిత్రానికి ఆధారం. ఇందులో ఉండగల మరో నృత్య ఘట్టంలోకి తేనెమనసులు నర్తకి కుమారి జయశ్రీని కూడా బుక్ చేశారు. ఈ చిత్రానికి సంగీతం కాళీనేని చలపతిరావు, అర్టు మూరన్న, కాలాగణం కళ్యాణ కుమార్, ఆయలలిత, వందన, ఉదయకుమార్, నరసింహరాజు, కాంతకృష్ణ వగైరా.

జనవరిలో 'వీరపూజ'

విజయపారథి ప్రొడక్షన్స్ వారి "వీరపూజ" జానపద చిత్రం జనవరి 17 నుండి సదరన్ మూవీటోన్ స్టుడియోసులో సెట్స్‌కు వెళ్ళగలదని శ్రీ టి. జి. కృష్ణమూర్తి తెలియజేశారు దీనికి దర్శకుడు శ్రీ ఆమంచర్ల శేషగిరిరావు, కళా దర్శకుడు శ్రీ కె-ఎస్-ఎస్-మూర్తి, శ్రీ పీటూరి రచన చేస్తున్నారు- శాంతారావు, రాజశ్రీ, కాంచన, టి-జి-కె-మున్నగువారంతా ఇందులో నటిస్తారు

"కన్నెమనసులు" ముహూర్తం

కాబూ మువీస్ వారి "కన్నెమనసులు" చిత్రం ముహూర్తోత్సవము మద్రాసులోని విజయ-వాహిని స్టుడియోస్‌లో నవంబరు 9న జరిగింది. నటి పద్మిని శ్రీమతి స్విచాన్ చేయగా తొలిషాట్‌లో సంధ్యారాణి, సూర్యకాంతం పాల్గొన్నారు. దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత శ్రీ సి. సుందరం స్వాగతం చెప్పారు. చిత్రానికి కళాదర్శకుడు తోట, సంగీతం కె-వి-మహాదేవన్. నాల్గు పాటలు ఇప్పటికే రికార్డయినాయి. కథ శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ. సంభాషణలు శ్రీ ఎస్-ఆర్-నంది. పాటలు ఆరేయ, ఆరుద్ర, కొసరాజు. శ్రీ బి-ఎస్-రెడ్డి, శ్రీ తెనిని గణేశన్ మున్నగువారు, హీరోయిన్లు పలువురు ఈ మహూర్తోత్సవానికి హాజరయ్యారు. తారాగణం: గుమ్మడి, సూర్యకాంతం, కృష్ణ, మహన్య, రాజ్మోహన్. సంధ్యారాణి, పుష్పకుమారి, వెంకటేశ్వరరావు.

"పోతన": జయశ్రీ నృత్యం

భోగినిగా నటిస్తున్న తేనెమనసులు నర్తకి కుమారి జయశ్రీ నర్తించిన ఒక జానపది 'భక్తపోతన' లోని ఒక దేవాలయ మండపం సెట్ పై ఇటీవల దర్శకుడు శ్రీ జి-రామినీడు చిత్రీకరించారు. ఈ షెడ్యూలులో గుమ్మడి (పోతన), ఎస్-వి-రంగారావు (శ్రీనాథుడు). బాలయ్య (సింగభూపాలుడు) హరనాథ్ (మల్లన్న), వాసంతి (పోతన భార్య) పాల్గొన్నారు. రాజబాబు, వాణిదేవు గవ్వరాజులు హాస్యపాత్రలు పోషిస్తున్నారు. శ్రీవాధురి ప్రయురాలు హేమాంగినిగా పద్మినిలో చిత్రీకరించవలసిఉన్న గీతంతోపాటు రెండు పాటలు, వాల్గు పద్యాలు రికార్డయాయి. సంగీతం ఎస్-రాజేశ్వరరావు. రచన పినియర్ పద్యాలు. బాల, శ్రీమతి సి-నాగేశ్వరరావు, అర్టు రాజేంద్రకుమార్, నృత్యాలు పద్మశ్రీ. భారత్ ఫిలింస్ వారి ఈ చిత్రానికి నిర్మాత శ్రీ టి-విశ్వేశ్వరరావు

"సంగీత లక్ష్మి"

సీతారామాంజనేయ పిక్చర్స్ అను కొత్త సంస్థ ప్రారంభిస్తున్న తొలి పౌరాణిక చిత్రం "సంగీతలక్ష్మి" శ్రీ గిడుతూరి సూర్యం దర్శకత్వం వహిస్తారు. ఈ చిత్రానికి సంగీతం శ్రీ ఎస్. రాజేశ్వరరావు- జనవరిలో సెట్టుకు వెళ్ళగల ఈ చిత్రంలో ఎన్-టి-రామారావు, జమున ప్రధాన భూమికలు పోషిస్తారు- మాతనముగా పరసింగరావు, వి-నారాయణరావు, కె-వెంకటేశ్వరరెడ్డి అనువారు ఈ చిత్రము ద్వారా పరిచయము చేయబడగలరు- ఎస్-వి-రంగారావు, నిర్మల, రమణారెడ్డి, సూర్యకాంతం, నాగభూషణం, ఎల్-విజయలక్ష్మి, రాజబాబు కూడా ఈ చిత్రంలో నటిస్తారు- కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం శ్రీ గిడుతూరిసూర్యం; పాటలు, మాటలు ఆరేయ, కె మోహన్నయ్య, కళ హెచ్-శాంతారామ్ నృత్యాలు కె-ఎస్-రెడ్డి; శ్రీ పి-నర్సింగరావు, నిర్మాతగాగల ఈ చిత్రాన్ని శ్రీ అమరా రామసుబ్బారావు సమర్పిస్తారు.

సోవియట్ - బ్రిటిష్ సంయుక్త చిత్రం

అమెరికన్ ఫిలింరచయిత లీ గాల్డు ప్రస్తుతం మాస్కోలో వున్నాడు. జేమ్స్ ఆల్డ్రిడ్జు రచించిన అముద్రిత నవల ఆధారంగా, నిర్మింపబడే సోవియట్ - బ్రిటిష్ సంయుక్త చిత్రము విషయం అయన సంప్రదిస్తాడు. ఆ చిత్రానికి స్క్రీన్ ప్లే సిద్ధంగా వుంది. ఆర్కిటిక్‌లో జరిగిన విమాన ప్రమాదములో చిక్కుపడిన ఒక రష్యన్, ఒక ఇంగ్లీషు వానిని గురించి ఆ చిత్రము తెలుపుతుంది. "రష్యన్ విమాన దోపిడి పాత్రను, ఇన్నో కెంటి స్త్రోత్సు సోవిస్కీ నిర్వహిస్తారు.

రాయ్‌దుర్గులో నెహ్రూ జయంతి

రాయ్‌దుర్గు, నవంబరు 18

రాయ్‌దుర్గు గ్రామములో తేది 14-11-1966 బాలుడు ఇక్కడి పాఠశాలల తరపున శ్రీ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారి జన్మదినోత్సవము వైభవంగా జరుపబడినది. ఈ ఉత్సవమునకు శ్రీ ఈగ మల్లయ్య సర్‌పంచ్‌గారు అధ్యక్షత వహించిరి. విద్యార్థులకు మిఠాయిపంచబడెను. ప్రతాప్ సింగ్ ప. ఉ. రాయ్‌దుర్గుగారు మన ప్రియతమ నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారి అడుగుజాడలలో నడుచుచున్నదని వర్ణించిరి. శ్రీ విశ్వనాథం ప. ఉ. జిల్లాపరిషత్ మిడిల్ స్కూల్ దర్గాగారు శ్రీ జవహర్‌లాల్‌గారి చరిత్రగాథ తెలిపిరి. ఇదేరోజు 14-11-65నాడు జాతీయ పాడుపు పథకము దేశరక్షణ అభివృద్ధికి నిమ్న మొత్తాల పొదుపు సందర్భములో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పోస్టర్లతో మరి జాతీయగీతములతో గ్రామములోఊరేగింపుచేసి పాఠశాల ఆవరణలో శ్రీ ఈగ మల్లయ్య సర్‌పంచ్‌గారి అధ్యక్షతలో సభ జరుపబడెను. ప్రతాప్ సింగ్ ప. ఉ. రాయ్‌దుర్గుగారు ప్రజలకు, విద్యార్థులకు జాతీయపొదుపుపథకము దేశరక్షణఅభివృద్ధి గురించి ముఖ్యమైన సలహాలను తెలిపిరి. దేశరక్షణకై డిఫెన్సు సర్టిఫికెట్లుకొనుటకు ప్రజలకు తెలిపిరి.

లాలా లజపతిరాయ్ 37వ వర్ధంతి

హైదరాబాదు, నవంబరు 18

పంజాబ్ సింహము అని పేరు గడించిన లాలాలజపతిరాయ్ 37 వ వార్షికవర్ధంతినిన్నరాత్రి హైదరాబాదు నగర కాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన లింగంపల్లిలో జరుపబడింది.

సమావేశములో ప్రసంగించిన ఉప్పులాలాలజపతిరాయ్ త్యాగాలను, ధైర్యసాహసాలను ప్రజలందరూ అనుకరించాలని ముఖ్యంగా చైనా, పాకిస్తాన్ మనదేశముపై దురాక్రమణ జరుపనున్న సమయాన ఈ అత్యుత్తమ దేశభక్తుని అడుగుజాడలలో నడవాలని ప్రేక్షకుల నుద్దేశించి ప్రబోధించారు. ఈసమావేశానికి శాసన మండలి చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతవహించారు.

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ లాలాలజపతిరాయ్ అన్న బ్రిటిష్ పరిపాలకులకు సింహస్వప్నమని తన్ను రెండుదఫాలు కాంగ్రెసుఅధ్యక్షపదవిని అలంకరించమని కోరినను శాంతిదూతుడుకావని దాని ని వేరువారికి నిచ్చివేసెను. సైమన్ కమీషన్ మన దేశాన్ని సందర్శించినప్పుడు లజపతిరాయ్ "సైమన్ కమిషన్ వెనక్కు వెళ్ళు" అను నినాదాలు చేయగా బ్రిటిష్ ఉద్యోగులు ఇతని లాఠీలతో దాపుదెబ్బలుకొట్టగా తీవ్రగాయాలకు గురియై దేశానికి తన అమూల్యప్రాణాలు అర్పించి తెలియజేశారు

రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ శ్రీ బి-బి-రాజు ఈ సందర్భంలో మాట్లాడుతూ లజపతిరాయ్ గొప్ప జాతీయతంత్రజ్ఞుడని, దృఢనిశ్చయుడని ప్రశంసించారు- ఇట్టి గొప్ప నాయకులు, త్యాగమూర్తులు మన దేశ స్వాతంత్ర్యానికి పునాదులు వేశారని ఆ ఫలితాలు ఇప్పుడు మన మనుభవిస్తున్నామని అయనఅన్నారు- ఇట్టిపరిస్థితుల్లో కాశ్మీరు సమస్య అను నెపముతో పాకిస్తాన్ మనపై దురాక్రమణ జరిపింది- ఈ దురాక్రమణకు కారణం అమెరికా వారు పాకిస్తాన్ కిచ్చిన ఆయుధాలని, మన ప్రధాని అన్నట్లు కాశ్మీరుసమస్యే లేదని దానిని గురించి ప్రజలెవ్వరూ మాట్లాడరాదని, ఇదిహిందూ-ముస్లిం వైషమ్యాలకు దారి తీయవచ్చునని హెచ్చరించారు- ఇంకా ఇతర ప్రముఖులు కూడా ఈ సమావేశములో ప్రసంగించారు.

ఇండియా-పాకిస్తాన్లకు సైనికసామగ్రి సరఫరా ఆపివేత

స్విస్ ప్రభుత్వ చర్య

బర్నె, నవం 18

ఇండియా-పాకిస్తాన్ల ఘర్షణ తర్వాత ఉభయ దేశాలకు సైనిక సామగ్రి సరఫరాను ఆపివేసినట్లు స్విట్జర్లాండ్ ప్రభుత్వం ధృవపరచింది. యుద్ధంలో నిమగ్నమై ఉన్న ఏ దేశాలకైనా ఆయుధ సహాయాన్ని నిలిపివేయడం తమ విధానమని ఇండియా పాకిస్తాన్లకు ఆయుధ సామగ్రి ఆపివేత ప్రత్యేకంగా తీసుకున్న చర్య కాదని స్విస్ ప్రభుత్వం వివరించింది.

భారత సైనికులపట్ల పంజాబు ప్రజల ఆదరాభిమానాలు

పంజాబులో అగ్రగామి ప్రాంతంలో దేశం దక్షిణ ప్రాంతము నుంచి వచ్చిన ఒక సైనికుడు ఒకానొక సందర్భములో ఇలా అన్నాడు: "భగవంతుడు నన్ను మూడు జన్మలు ఎత్తనివ్వాలే కాని ఎత్తితే మొదటి జన్మ దేశం కోసం, రెండవ జన్మ నా సైనిక దళం కోసము, మూడవ జన్మ ధైర్యవంతులైన పంజాబు ప్రజల కోసం భారపోస్తాను. సైనికులపట్ల వారి ఆదరాభిమానాలు, సైనికుల శక్తి సామర్థ్యాల విషయములో వారి స్థిరవిశ్వాసము మమ్ము ఎంతగానో ప్రోత్సాహపరచాయి."

ప్రజలకు కూడా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సైనికులపట్ల అంతటి కృతజ్ఞతాభావమే కలిగింది. వాళ్ళు సరిహద్దున శౌర్యవాన్ అనే గ్రామానికి చెందిన అరవై ఏండ్ల వృద్ధుడైన రైతు ఒకరు ఇలాఅన్నారు: "సైనికులు మన కోసం, దేశం కోసం తమ ప్రాణాలనే త్యాగము చెయ్యడానికి సిద్ధమవుతుంటే మనము కనీసం వారి అవసరాలయినా తీర్చవద్దా. అది మన కనీస ధర్మం" పంజాబు ప్రజలు సైనికులపట్ల తమ కృతజ్ఞతను తెలియచేయడానికి ఎంతో తహతహలాడారు. పంజాబులో దాదాపు ప్రతి కుటుంబానికి సైన్యంలో దగ్గరి బంధువులు ఉన్నారు. రాష్ట్రంలో దాదాపు ప్రతి ఇంటినుంచి కనీసం ఒకరైనా సైన్యంలోకి వెళ్ళడముచేత ఇక్కడి ప్రజలకు సైనికుల పట్ల అభిమానం ఎక్కువ. కేవలం అభిమానమే కాదు, వారికిది గర్వకారణం కూడామా. ఇక్కడి ప్రజలు ఇంతకు ముందు దేశం దక్షిణ ప్రాంతం నుంచి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారిని చూచి వుండలేదు. "వీరు ఇంటికి తిరిగి వెళ్ళుట మనలను గురించి ఏమనుకొంటారో!" ఇదే ఈ అమాయక ప్రజల ఆవేదన.

యుద్ధ రంగాలకు తరలి వెళ్లుతున్న సైన్యాలకు ఆహారం అందచెయ్యడం ఒక సమస్యే. దూరములో యెక్కడో సురక్షితంగాఉన్న ప్రదేశములో వండి వార్చి ఆహారము వారికి సరఫరా చెయ్యాలి కాని ఈ రంగములో మన సైనికులకు అటువంటి అవసరమే కలుగలేదు పంజాబు పొరుగు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చినా లెక్కచెయ్యక ఆహారం, పాలు, తేనెటీగ బిగరెట్లు మొదలైనవి సైనికులకు అందచెయ్యడానికి విరామ మెరుగక పరిశ్రమించారు. వారు వీటిని అప్పటికప్పుడు ఎలా సేకరించారో ఆ భగవంతుడికే తెలియాలి. తమ్మాణమీద జనం నడుము బిగించి ముందుకువచ్చి విరాళాలు పోగుచేసి, కావలసిన పరంజామా కొని వారి పొడుగూతా సైనికుల కోసం ఫలహారశాలలు ఏర్పాటు చేశారు. సైనికులు యుద్ధ రంగాలకు వెళ్ళే దారిలో ప్రతి గ్రామములోనూ ఇటువంటి ఫలహార శాలలు వెలిశాయి. ఆ దారికి దూరంగా ఉండే గ్రామాల ప్రజలు కూడా వీటి ఏర్పాటుకు దోహదము చేశారు. దారి పొడుగూతా ఎక్కడ చూచినా సైనికులకుస్వాగతం చెబుతూ తోరణాలే కన్పించాయి. ఆ దారి పొడుగుతా పిల్లలు సైనికుల పద్దతిలో అభినందనంచెస్తూ పసిడి పట్టులతో సైనికులను పలకరించి అయిఅయ భావాలు చేశారు చాలా జరూరుగా నిర్వహించవలసిన పనుల మీద హుటాహుటిగావెళుతున్న సైనికులను ప్రజలు చేతులు కట్టుకొని అడ్డుపడి వారితో వినయంగా, మెతకగా తేనీరు సేవించి వెళ్ళవలసిందని కోరడము జరిగింది. సైనికులు కష్టపడినదిగా ఈ ఫలహారశాలలో బిస్కట్లు తిని తేనీరు సేవించవలసి వచ్చింది. ప్రజల కోరికను వారు చిరిగా మన్నించవలసివచ్చింది. వద్దంటే ప్రజలు యెక్కడ నొచ్చుకొంటారో అని సైనికులు దారి పొడుగూతా ఒకటికి పదిసార్లు తేనీరు సేవించారు- దారి పొడుగూతా ప్రజలు కారులు దీర్చి నిలబడి "శాలిహాండ్" ఆటూ దిక్కులు పిక్కటిల్లేలా జయజయధ్వానాలు చేశారు- అదికి వెళ్ళే పసిపిల్లల దగ్గర నుంచి అత్తు పూర్తిగా నెరసిపోయిన వృద్ధుల దాకా రక్షణ కృషిలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శత్రువులను ప్రతిఘటించేందుకు వెళుతున్న మన సైనికులకు సహాయము చెయ్యడానికి ప్రజలంతా కలిసి కట్టుగా ముందుకు వచ్చారు. సాంఘిక, మత, వర్గ విభేదాలనూ, వ్యక్తిగత స్వార్థం మూపూర్తిగా మర్చిపోయి ప్రజలంతా సమైక్యమై శత్రువుతిరుగుబాటులో సైనికులకు అండగా నిలిచారు. యుద్ధరంగానికి మరీ దగ్గరలో ఉన్న గ్రామాలలోని ప్రజలు మరింత గురుతర మైన బాధ్యతలను నిర్వహించారు. ఇందులో తమకు ప్రత్యేకమైన బాధ్యత ఉందని వారు భావించారు. తమ గ్రామాలకు అతిసమీపంలో భీషణ సంగ్రామంజరుగుతున్నా- ఒకవంక శత్రువుల మరఫిరంగుల శబ్దాలతో మరొక వంక మన సైనికుల శతఘ్ని శబ్దాలతో భూనభోంతరాళం దద్దరిల్లి పోతున్నా ఈ గ్రామాలలోని ప్రజలు ఎక్కడికీ పారిపోలేదు పసిపిల్లలతోసహా గ్రామాలలోనే ఉండిపోయి సైనికులకు ఎప్పుడు ఏ సహాయం అవసరమైతే ఆ సహాయం ఎప్పుడు ఏసహాయం చెయ్యగలిగితే అసహాయం చేశారు.

సరిహద్దున ఉన్న వాస్, దాల్, దావిరి, మాడిశెమోక్ మాడిఉథోక్, మాడిమేఘమ్, ఇంకా అనేక గ్రామాల సర్పంచులు మరింత అప్రమత్తులై నిర్విరామముగా కృషిచేసి ప్రజలదృఢ సంకల్పం ఏమాత్రము సడలకుండా చూచారు. వారు తమ భార్యపిల్లలతో అ గ్రామాలలోనేఉండిపోయారు.దిలారి గ్రామాధికారి ఇంట్లో పాలు కాగే పిల్లవాడు కూడా ఉన్నాడు. ఏడాది నిండని ఆ పిల్లవాడు శాశ్వర్ సింగ్‌ను కూడా ఇటువంటి ప్రమాదకరపరిస్థితులలో కూడా స్వగ్రామంలోనేఉంచడం జరిగింది. అందుమూలముగా ప్రజల స్థయిర్యంపెరిగింది. ఆ గ్రామాలలో ప్రజలలో ఒక్కరు కూడా భయపడి ఇల్లువిడిచి పారిపోలేదు. ఈ గ్రామాలలో ప్రజలంతా అతిధైర్యంగా శత్రు ప్రతిఘటనలో సైనికులకు తోడ్పడ్డారు. సైనికశకటాలు పొలాలలో నుంచి సులువుగా వెళ్ళడానికి బాటలు నిర్మించారు. యుద్ధరంగానికి వెళ్ళే దారిలో చెట్లూ చేమలూ నరికి మన సైనికవాహనాలు నిరాటంకంగా సాగిపోవడానికి అవకాశము కల్పించారు. ఇందువల్ల మరొకవంక శత్రువులు ఎవ్వరూ దారిలో చెట్లపొదలలో దాగి ఉండే అవకాశం లేకుండా పోయింది. ఇంతేకాదు ఈ గ్రామాల ప్రజలుకొన్ని సందర్భాలలో ధైర్యసాహసాలు ప్రదర్శించి శత్రుసైన్యాలలోకి చొచ్చుకొనివెళ్ళి పాక్ సైనికులకు సంబంధించిన సమాచారం సేకరించి వచ్చారు. ఈ రంగాలలో పోరాటం జరిగినన్నాళ్ళూ ఈ ప్రజలు అనేకకష్టాలు పడవలసి వచ్చింది. కాని వారు వాటిని లెక్కపెట్టలేదు. కొన్ని రోజులు రాత్రి అంతా ఫిరంగి శబ్దాల మధ్యలో మంటలమూలముగా ఈ గ్రామ ప్రాంతము అంతా వెయ్యి విద్యుద్దీపాలు వెలిగించినట్లుగా వెలిగిపోతుండేది శత్రు విమానాలు రోజూ పనికట్టుకొనివచ్చి గ్రామాలపై బాంబులు వేసి పోతుండేవి. వీటి మూలముగా కొంతనష్టంజరక్కపోలేదు. కాని గ్రామీణులు సంగ్రామ వీరులయ్యారు. వారు తమకు కలిగిన నష్టాలు లెక్కపెట్టక గ్రామాలలో ఉండి సైనికులకు అన్ని విధాలుగా సహాయముచేశారు. సైనికులకు అందచెయ్య వలసిన సామగ్రులను వాహనాలలో వేసుకొని అగ్రస్థావరాలకు తీసుకొని వెళ్ళారు. అనేక సందర్భాలలో వివిధమైన వాహనాలూ దొరక్కపోతే గ్రామ ప్రజలు సైనికసామగ్రులనుసహితం నెత్తినెట్టుకొని మైళ్ళకొద్దీ దూరం ఎండలో, వానలో, చీకట్లో నిర్భయంగా నడిచి వెళ్ళి అగ్రగామి పాంతాలలో వాటిని మనసైనికులకు అందచేశారు కుపాకీ గుండ్ల వర్షంకురుస్తున్నా వారిగెండెలు చెదరలేదు. వారు పనులు మానలేదు. మామూలు పొలంపనులు,ఇంటిపనులు చేస్తున్నంత నిర్భయంగా ఉత్సాహంగా ఈ బృహత్తరకార్యాన్ని నెరవేర్చారు. ఎటువంటి అపాయాలను కూడా వారు లెక్కచెయ్యలేదు. వారి దృష్టి అంతా మన సైనికులపైనే. ఎంత సేపూ వారి ఆరాటం అంతా సైనికులకు ఎలా సహాయము చెయ్యడమనే. ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని సైనికులకు అండగా నిలిచి ఈ గ్రామాల ప్రజలు చేశారని అపూర్వమైన సేవ చేశారు.

.....

రవ ఉక్కుకర్మాగారం స్థలనిర్ణయంలో జాప్యం

విశాఖపట్నంలకు ఒత్తిడులకు వారి తీసిందని శ్రీ చెన్నేటి వ్యాఖ్యానం

హైదరాబాద్, నవం 18

రవ ఉక్కు కర్మాగార సాధనకై ఏర్పడిన అఖిలపక్ష సదస్సు ఛయిర్మన్ శ్రీ చెన్నేటి విశ్వనాథం ఎం. ఎల్. ఎ. ఇంకా విశాఖపట్నంలకు ఒత్తిడులకు లొంగకుండా రవ ఉక్కుకర్మాగారాన్ని విశాఖపట్నంలో స్థాపించుటకు తగు కారణాలు నిరూపించి దాన్ని ఒప్పించాలని ఆంధ్రప్రదేశ్ పార్టీ మొదలు సభ్యులకు విన్నవించారు.

కేంద్ర ప్రభుత్వము ఆంగ్లో-అమెరికన్ నిపుణుల సలహా ప్రకారము వెంటనే నిర్ణయం తీసికొనకుండుటలో ఆలస్యము చేసినందున అనవసరమైన వివాదాలకు ఒత్తిడులకు అవకాశాలు కలుగుతున్నాయన్నారు.

ఈనిపుణులబృందము 1965లోనే కు నివేదికను పూర్తిచేసి ప్రభుత్వానికందచేశారు. అది లోకసభ పరిశీలనలో ఉన్నది. ఈబృందమువారు రవ ఉక్కుకర్మాగార నిర్మాణానికి విశాఖపట్నానికి ప్రథమస్థానమిస్తూ నిర్దిష్టమైన సిఫార్సు చేశారు,

ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనుకబడి ఉన్నదని, దేశమంతటికీ తలసరి ఆదాయము 868 రూపాయలు అని అంచనా వేయగా ఈరాష్ట్ర తలసరి ఆదాయము 1965-66 సంవత్సరానికి 888 రూపాయలేనని, దేశములో పబ్లిక్ రంగాల్లో మొదటి మూడు ప్రణాళికలకు 2029.8కోట్లు వెచ్చించగా ఆంధ్రరాష్ట్రానికి 51.18 కోట్లు మాత్రమే వెచ్చించబడిందని, ఆంధ్రరాష్ట్రానికి ఇతర రాష్ట్రాలకుగల భారతమ్యాలను సరిచేయవలసివచ్చే రవ ఉక్కుకర్మాగారాన్ని విశాఖలో నిర్మించిన ఇది మొదటి సోపానమగునని శ్రీ చెన్నేటి తన ఉపన్యాసములో విశదీకరించారు.



ముఖేలానీ కేశవ్ సంగీత శాఖ డైరెక్టరు శ్రీ విన్సెంట్

రోనో ఫిలింస్ వారు 26 వ తేదీన మ్యూజికల్ ఫిలింస్ ద్వారావిడుదల చేయనున్న 'తుహా మేరీ జిందగీ'లో నివేదిత

శివశ్రీ మువీస్ వారి "పక్కలో బల్లెం"లో శాంతారావు, నాగభూషణం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ
కరీంనగర్ (తూర్పు) డివిజన్ హెడ్ క్వార్టర్ హనంకొండ వరంగల్

వేలంప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునదేమనగా కరీంనగర్ ఫారెస్టు డివిజన్ (తూర్పు)లోని కలపకూపులు, వంటచెరుకు కూపులు మరియు సంద్రచెట్ల యూనిట్లు 1966 సంవత్సరమునకు డివిజనల్ అటవీ శాఖాధికారి వారి ద్వారా కరీంనగర్ (తూర్పు) కార్యాలయము హెడ్ క్వార్టర్ హనంకొండ-వరంగల్ వద్ద తి. 28-12-1965 తేదీలలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలము వేయబడును.

పూర్తి వివరములకు డివిజనల్ అటవీ శాఖాధికారి కరీంనగర్ (తూర్పు) డివిజన్ - హనంకొండ-వరంగల్ వారిని స్వయముగా లేక పోస్టుద్వారా కాని సంప్రదించవచ్చును.

ఇట్లు
ఎ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి
డివిజనల్ అటవీశాఖాధికారి కరీంనగర్ (తూర్పు) డివిజన్

8 వ సంయుక్త వారం

ఈవాటి పదనైన ఈ అద్భుత రసాత్మకచిత్రం దర్శించిన జ్ఞాపకాలు మున్ముందుకూడా మిమ్ములను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.....

ప్రసాద్ ప్రొడక్షన్స్:

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు
సంగీతం: కె. వి. మహాదేవన్
పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్
కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా॥ నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, వాసంతి, నిర్మల మున్నగువారు.

కమల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్
రోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30
4వ వారం శ్రీ నివాస్ — వరంగల్
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

20 వ సంయుక్త వారం

నేడే చూచి ఆనందించండి:
బి. ఆర్. ఫిల్మ్స్ మహోజ్జ్వల చిత్రం:

* వక్త * (ఈస్ట్‌మన్ కలర్)

బసంత్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్
ప్రతిరోజు 8 ఆటలు: 2-00, 6-00, 9-45
మరియు
లిబర్టీ నాందేడ్ — సింధ్ లాతూర్ — సైదియా పొరంగాబాద్
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్

6 వ సంయుక్త వారం

నేడే చూడండి:
అంజలీదేవి సమర్పించు చిన్నీ ప్రదర్స్ వారి:

* సతీ సక్కుబాయి *

తా॥ అంజలీదేవి, రంగారావు, కాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

సాగర్ హైద

8వ సంయుక్త వారం

భారతీయ చలనచిత్ర రంగములో మున్నెన్నడు చిత్రీకరించనట్టి మహత్తర సాహస కృత్యములతో నవ్త సముద్రాలపై తీయబడిన చిత్రం

సముద్ర పోరాటరంగంలో తుపాకీల చప్పుళ్ళకు అనుగుణంగా లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతశాలీన విని ఆనందించండి

శంకర్ మూవీస్:

లుటేరా

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: హృషీకేష్

సంగీతం:

లక్ష్మీకాంత్ ప్యారేలాల్

తా: పృథ్వీరాజ్, దారాసింగ్, విజి, హెలెన్, మారుతి, కాంచన్, జీవన్.

ప్రభాత్ కృష్ణ

హైదరాబాద్ గుల్జార్‌హౌజ్ హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

తిరందాజ్ అలంకార్

గుల్బర్గా లాతూర్

అంజలి

శుక్ర, శని, ఆదివారములు

ఉ॥ 10-30 కు ఆటలు

పెళ్లి సందడి

తా: నాగేశ్వరరావు, జి. సరోజాదేవి అంజలి, గుమ్మడి, చలం, ఆచార్య, నాగేశ్వరరావు.

రేట్లు: 50పై. రు.1/- 1-40, 1-80

లాల్ దర్వాజాలో 14వ తేదిన నెత్రూ జయంతి సభలో రెవిన్యూ మంత్రి శ్రీ మూసల రామచంద్రారెడ్డి ప్రసంగించినప్పటి చిత్రం.

విదేశాలలో భారత పెట్టుబడులు

న్యూఢిల్లీ, నవం 18

పాకిస్తాన్‌లోని పరిశ్రమలలో భారత జాతీయుల పెట్టుబడులు రు. 321 కోట్లున్నాయి. కాగా భారత దేశంలో పాక్ జాతీయుల పెట్టుబడులు రు. 43 కోట్లు మాత్రమే.

రాజ్యసభలో రత్నస్వామి వేసిన ప్రశ్నకు ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి బి. ఆర్. భగత్ ఈ సమాచారాన్ని ఇచ్చారు. పాకిస్తాన్‌లోని భారతీయులు తారీ లాభాలను లేకపెట్టుబడులను పాకిస్తాన్ నుండి తీసుకొని పోవడానికి అనుమతించడము లేదని వీరు తెలిపారు. పాకిస్తాన్ ప్రభుత్వముతో ఒప్పందాలున్నప్పటికీ భారతీయులకు వారి పెట్టుబడులపై లభించే వడ్డీ మరియు డివిడెండ్లను స్వదేశానికి తెప్పించుకోడానికి అవకాశం ఇవ్వబడటము లేదని భగత్ సూచించారు.

1961 అక్టోబరువరకు విదేశాలలో భారత పెట్టుబడులు ప్రయివేటు విభాగములో రూ. 122.5 కోట్లు ప్రభుత్వ విభాగములో రూ 5457.2 కోటు ఉన్నాయి. ఈ పెట్టుబడులు పాకిస్తాన్, బ్రిటన్, యునైటెడ్ స్టేట్స్, పశ్చిమ జర్మనీ, జపాన్, కెనడా, ఇరాన్, స్విట్జర్‌లాండ్‌లలో కలవు.

గంటకు 9,000 అడుగుల చీటీలను అంటించే యంత్రం

లండన్, నవంబరు 18

కవర్లకు లేదా కాగితాలకుగంటకు 9,000ల చొప్పున అడ్రస్ చీటీలను అంటించే యంత్రాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ నిర్మించింది. యూరోపా అంతటిలోనూ ఇట్టి యంత్రాలలో ఇదే మొదటిది. ఖచ్చితముగా అడ్రస్‌లను ముద్రించవలసిన పెద్దపెద్ద సంస్థలకు ఈ యంత్రము బాగా ఉపయోగపడుతుంది.

వరంగల్‌లో క్షామనివారణ కార్యక్రమం

ప్రారంభించవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి

వరంగల్, నవంబర్ 18

నిన్న వరంగల్ జిల్లాకు చెందిన అధికారులు అనధికారులు కలసి జరిపిన ఒకసమావేశంలో జిల్లాలో క్షామనివారణ సహాయక కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని, కార్మికులకు ఉపాధి చూపవలసిందని ప్రభుత్వాన్ని కోరడానికి నిశ్చయించారు.

పంటలు దెబ్బతినడంవల్ల లెవీ పద్ధతిని రద్దుచేయాలని, తక్కువ అప్పుల వసూలును వాయిదా వేయాలని కూడా కోరడానికి ఈసమావేశం నిర్ణయించింది.

ఈసమావేశానికి రెవిన్యూశాఖ అధికారులు జిల్లా పరిషత్ సభ్యులు, పంచాయత్ సమితిసభ్యులు రాష్ట్ర శాసనసభ్యులు హాజరయినారు. జిల్లా కలెక్టర్ శ్రీ యం. ఎ. హాలీమ్ అధ్యక్షత వహించారు.

ప్రజల రక్షణ కమిటీ

ప్రజలరక్షణకమిటి వరంగల్ యూనిట్ కూడా నిన్న ఇక్కడసమావేశమైనది. సాయుధ బలాలలో ఎక్కువసంఖ్యలో ప్రజలను చేర్చడానికి రక్షణవిధిని వసూలుచేసే ఉద్యమాన్ని తీవ్రం చేయడానికి ఈసమావేశము నిర్ణయించింది.

మిగతా దేశంతో జమ్మూ-కాశ్మీరుకు రైలు సంబంధాలు

జమ్మూ, నవంబరు 18

మిగతా భారత దేశముతో జమ్మూ, కాశ్మీరును కలిపే రైలు మార్గానికి డిసెంబరు 9న ప్రారంభోత్సవము జరుగుతుంది. జమ్మూ నగరం నుండి 56 మైళ్ళ దూరములోగల కాతువా నుండి పఠాన్‌కోట్‌కు 18 మైళ్ళ దూరములో కలదు.

దేశ విభజనకు ముందుగా పంజాబులో జమ్మూకు రైలు సంబంధము కలదు. ఈరైలేరైలు దేశవిభజనవల్ల పోవడముతో రోడ్డు మార్గాన వే ప్రయాణీకులు సరుకుల రవాణా జరుగుతున్నది. రూ. 8 కోట్ల వ్యయముతో 14 స్టేషనుల రైలుదారి వేయబడినది పై నిర్మింపబడినది.

—×—

నాటకంలో వాచకం దృశ్యం

గోపాలస్వామి ప్రసంగం

హైదరాబాద్, నవం 18

ఇటీవల స్థానిక నాట్య విద్యాలయములో ఆంధ్ర విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రారు ప్రముఖ రంగస్థలవేత్త శ్రీ కె. వి. గోపాలస్వామి "రంగస్థలములో దృశ్యం, వాచకం అనే అంశంపై ఉపన్యసిస్తూ మన నాటక రంగములో దృశ్యానికిచ్చినంత ప్రాధాన్యత వాచకానికి ఇవ్వటము లేదు, నెట్టింగులు' లైట్లు మొదలైన హంగులతో దృశ్యాన్ని మరింత ఆకర్షవంతముగాచేసుకుంటున్నాం కాని భాషకాళాలాన్ని పెంపొందించుకోవడానికి తగిన కృషి జరగటంలేదు మైక్‌లు రావటంతో వాచకం అనేక విధాల దెబ్బతింది కూడా అన్నారు. నటులకు భాషాజ్ఞానం, అర్థజ్ఞానం, చాలా అవసరమని కంఠం అనేది ఒక విధమైన వాయువాద్యం అని, దానిని ఎంతో శ్రద్ధతో సాధన చేయాలని చెప్పారాయన.

నాటకశాల నిర్మాణం గురించి వివరిస్తూ వేలాది ప్రేక్షకుల కోసము నాటకశాలలు నిర్మించదలచడం నిష్ప్రయోజనమని, 900.1200 మధ్య ప్రేక్షకులకు మాత్రమే శాలనిర్మాణం జరగాలని శ్రీ గోపాలస్వామి తెలిపారు.

నాట్య విద్యాలయ గౌరవ డైరెక్టరు శ్రీ వి. ఆర్. కృష్ణస్వామి స్వాగత వచనాలు పలుకుతూ రంగస్థల విశారదులకు శ్రీ గోపాలస్వామిదేసిన కృషిని ఉగ్గడించారు. సరిగా శబ్దాలను పలకడమేలాగో పిల్లలకు చిన్నతనంనుంచి నేర్పడముఅవసరమని తెప్పారు. విద్యాశాఖాధికారులు ముఖ్యంగా ఈవిషయములో ప్రత్యేక శ్రద్ధ వహించడము ముఖ్యమని. ఇది ఒక్క నాటక రంగానికే పరిమితమైన అంశం కాదని సక్రమ శబ్దోచ్చారణ అన్ని రంగాలకు సమ ప్రాప్తమైనదని శ్రీ కృష్ణ నిరూపించారు.

.....

90 మంది ఉపాధ్యాయులకు జాతీయ బహుమానాలు

న్యూఢిల్లీ, నవంబర్ 18

సమాజానికి ఉత్తమ సేవచేసినందుకు గుర్తుగా కేంద్రప్రభుత్వం ప్రదానము చేస్తున్న జాతీయబహుమానాలమధ్యే శుక్రవారంనాడు 90 మంది ఉపాధ్యాయులు స్వీకరిస్తారు.

ఒక ప్రత్యేక ఉత్సవంలో ఈఉపాధ్యాయులకు సర్టిఫికెట్టుతోపాటు 500 రూపాయలను రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రదానం చేస్తారు. 1968-69లో జాతీయబహుమతి పథకాన్ని ప్రారంభించినతాటినుండిఇప్పటి వరకు మొత్తం 620 మంది ఉపాధ్యాయులు (276 ప్రాథమిక 244 సెకండరీ ఉపాధ్యాయులు) ఈ బహుమతులను పొందారు.

ఈయేడు ఈబహుమానాలలో 47 ప్రాథమిక 48 సెకండరీ ఉపాధ్యాయులు వుంటుంటారు.

×—

హైదరాబాదులో అమెరికన్ వ్యాపార చిత్రకళల ప్రదర్శనం

హైదరాబాద్, నవం 18

ఆంధ్రప్రదేశ్ అర్థికశాఖామాత్యులు డా॥ ఎం. చెన్నారెడ్డి "గ్రాఫిక్ ఆర్ట్సు: యు.ఎస్.ఏ" అనే ప్రదర్శనానికి నవంబరు 19వ తేదీ శుక్రవారం సాయంత్రం 6-30 గంటలకు పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీహాలులో ప్రారంభోత్సవం చేస్తారు. అమెరికా సమాచార కార్యాలయంవారు ఈప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ప్రదర్శనంలో వాణిజ్య కళలకు సంబంధించిన చిత్రాలు అనేకముంటాయి. పుస్తకాల జాకెట్లు, గ్రామఫోను రికార్డు కవర్లు, పాకేజీ కాగితాలు, చిన్నపుస్తకాలు, కరపత్రాలు, వ్యాపార ప్రకటనలు, తదితర వ్యాపారాభివృద్ధి సాధనాలు 500 చొప్పున నమూనాలు ఇందు ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనాన్ని జూబిలీహాలులో నవంబరు 20 నుంచి 25 దాకా ఉదయం 10 మొదలు మధ్యాహ్నం ఒంటిగంట దాకామా, సాయంత్రం 4 మొదలు రాత్రి 8గంటల దాకామా ఉచితంగా చూడవచ్చు.

చైనాకోసం కుట్ట మి కూడదు

ఉన్న సైనికకూటములే పనికిరాక పోతున్నాయని సర్దార్ స్వర్ణసింగ్

న్యూఢిల్లీ, నవం 18

ఆగ్నేయాసియా దేశాలతో స్నేహ సంబంధాలకు భారత ప్రభుత్వ కృషి కొనసాగినప్పటికీ ఒకప్రదేశ ఒప్పందానికి కట్టుబడడం విజ్ఞతకాబోదని లోకసభలో విదేశాంగ విధానంపై చర్చకు జవాబిస్తూ సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు.

విదేశాంగమంత్రి సమాధానం అనంతరం లోకసభలో భారత విదేశాంగ విధానం ఆమోదింపబడింది.

చైనాప్రమాదాన్ని తట్టుకోడానికి సైనిక ఒప్పందాలు చేసుకోవాలన్న సభ్యులసూచనను నిరాకరిస్తూ సర్దార్ స్వర్ణసింగ్ క్లిష్టపరిస్థితుల్లోఉన్నప్పుడు తేలిక పరిష్కార మార్గాలవట్ల భ్రమపడరాదని స్వాతంత్ర్య రక్షణ బాధ్యత మనపైనే ఉంచుకోవాలని అన్నారు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులమధ్య మనుపటి సైనికఒప్పందాలేటో, నాటో, ఒప్పందాలే పనికాక పోతున్నాయనీ ఇటీవలి ఇండో-పాక్ యుద్ధంలో సీటో నాటోలు పాకిస్తానుకే సాయం చేయలేకపోయాయనీ సైనిక కూటములు పనికిరావనీ సర్దార్ స్వర్ణ సింగ్ తెలిపారు. మన అలీనవిదానంవల్లనే మనం తలయొత్తుకు నిలబడడమేకాక చైనా ఎట్టిపరిస్థితుల్లోనూ కైలాసాన్ని ఆక్రమించుకోకుండా తరగందని కూడా స్వర్ణ సింగ్ అన్నారు. మలేషియాఅవగహనను ప్రశంసించి దాని పట్ల పాకిస్తాన్ అనుచిత విధానాన్ని స్వర్ణసింగ్ విరమించగా లోకసభలో హర్షధ్వనులు చెలరేగాయి. ఇండొనీషియాయే తల్లోలపరిస్థితిలో ఉందని ప్రస్తావించి మలేషియాపట్ల ఇండొనీషియా వైఖరి దురదృష్టకరమన్నారు. జపాన్ ఆస్ట్రేలియాలతో మన దేశానికి మంచి సంబంధాలున్నాయని ఆయన తెలిపారు.

—....

90 లక్షల ఖర్చుతో 500 వైద్యవిద్యార్థులకు శిక్షణ

గ్రామాల్లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం అజ్మాయిషీ

న్యూఢిల్లీ, నవం 18

కుటుంబనియంత్రణ కార్యక్రమం మరింత కట్టుదిట్టంగా అమలు జరపాలనే ఉద్దేశంతో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ఒక శిక్షణ కార్యక్రమాన్ని తలపెట్టింది. గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాల నిమిత్తము వైద్య విద్యార్థులకు ఆ మాయి వీ శ్రీ వైద్యులకూ శిక్షణ యిస్తారు. ఈ శిక్షణకోసం దేశంలోని వివిధ వైద్య కళాశాలలలో మొత్తం ఐదువందల మంది వైద్య విద్యార్థులకు నెలకు నూరు రూపాయల చొప్పున ఉపకార వేతనాలు సాలు పరిమితిగా తోడిచియిచ్చాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఉపకార వేతనాలు పొందే వైద్య విద్యార్థులు పట్టాలు పుచ్చుకున్న తరువాత కనీసం మూడేళ్లు ప్రభుత్వ నియామకంలో పని చేయాలని ఈ శిక్షణ కార్యక్రమం ఐదేళ్ళు అమలులో వుంటుంది ఐదేళ్ళలోనూ రెండువేల ఐదువందల మంది వైద్య విద్యార్థులకు ఉపకారవేతనాలూ, ప్రత్యేక శిక్షణా ఇస్తారు. ఐదేళ్ళలో మూ (1966-71) ఖర్చు 90 లక్షల పాతూయలు వుంటుంది.

సైనికులకు సహాయపడిన గ్రామస్తులు

పంటచేలలో మార్గాలు ఏర్పాటు చేసిన సంఘటనలు

న్యూఢిల్లీ, నవంబరు 18

ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన పోరాటములో సామాన్య ప్రజలు, సాయుధ బలాలకు సహాయపడటానికి, స్వచ్ఛందముగా నిర్వహించిన కృషిని వివరిస్తూ వివిధరంగాలనుంచి అనేకగ్రంథలు ఇంకా వినవస్తూనే వున్నాయి. బలాల్రి రంగంలో సరిహద్దు గ్రామాలయిన మాదిన్, దల్, దబిరీ, గ్రామాల ప్రజలు సైనికులకు చేసిన సహాయాన్ని వివరించే కథ యిటీవల తెలిసింది.

పోరాటంఆరంభదశలో వుంది. మన సైనికులు పంటచేలు దాటి ముందుకు పురోగమిస్తున్నారు. పాకిస్తాన్ సైనికులు చేలల్లోకి నీళ్ళువదిలి, వారిపురోగమనానికి అంతరాయం కలిగించారు. సహాయంచేయటానికి వాలంటీర్ల కోసం మనసైనికులు మొదురుచూడ వారం అయింది. ఇంతలోకి రకరకాల మంది రైతులు అక్కడ చేరుకున్నారు. వీరు అందరూ మంచి బలముగా వున్నారు కొడవళ్ళు, గడ్డపారలు తీసుకొని, వీరు పంటనుకోసి, కెల్లు మొక్కలు పీకేసి, కువ్వగా పోతారు శత్రువు అగ్నివర్షం కురిపిస్తున్నారు. శత్రు కాంక్షల్లు భయంకర నినాదం చేసుకుంటూ పైన ఎగురుతున్నాయి. అయితే ధైర్యవంతులయిన యీ రైతులు సీమాత్రం భయపడక, తమ పని పూర్తిచేశారు. ఝుమూన్, చేడియన్‌లోని శత్రుస్థావరాలకు, ఎదురుగా 4, 5 మైళ్ళపొడవున్న ఆ ప్రాంతమంతా కాగుచేసి మనసైనికులు వెళ్ళటానికి మార్గం యేర్పాటుచేశారు.

వ్యవసాయ పరికరాల సహాయంతో చేలనుండా సక్రమ మార్గం ఒకటి ఏర్పాటుచేయబడింది. బురదగా వున్న ఆమార్గంపై గడ్డి మొదలయినవి వరిచి, శకటాలు గూడా ప్రయాణం చేయటానికి వీలుగా ఈరైతులు దాన్ని తయారుచేశారు. వీరు నిమిషాలలో ఈపనంతా పూర్తిచేయ గలిగారు.

ఆ మార్గంమీదుగా నెళ్ళి మన సైనికులు శత్రుప్రాంతములో ముందుకు దూచుకు పోగలిగారు. తాము పొందిన విజయానికి ఈ రైతులు పంతో పంతో ఉప్పొంగి పోయారు.

.....

మహబూబ్‌నగరంలో బాలల దినోత్సవము

మహబూబ్‌నగరం, నవం 18

శ్రీ కీ॥ శే॥ నెహ్రూగారి జన్మదిన సందర్భముగ నవంబర్ 14వతేదిస్థానిక మాధ్యమిక ఉన్నతపాఠశాలల విద్యార్థులు, విద్యార్థులు గాంధీరోడ్డు ఉన్నతపాఠశాల ఆవరణములో అతి వైభవంగా బాలలదినోత్సవము జరుపుకొన్నారు- ఈ సందర్భమున జరిగిన బహిరంగసభకు శ్రీ రాజారాంకరణ్ పి- యోంటు కలెక్టరుగారు అధ్యక్షత వహించారు. పురప్రముఖులు చాలా మంది ఈ కార్యక్రమానికి హాజరయినారు, ప్రార్థనా సంతరము ఆయా పాఠశాలల విద్యార్థులు నెహ్రూ జీవితాన్ని వారినిద్దాంతాలనుగూర్చి ప్రసంగించారు శ్రీ విజయరాఘవాచార్యులు శ్రీ. అచ్యుతారెడ్డిగార్లు శ్రీ నెహ్రూ జీవిత విశేషాలను చారు దేశపురోగతికి చేసిన ప్రణాళికను వివరిస్తూ బాలబాలికలు భావిభారత పౌరులు ఆదర్శవంతులయి ఉజ్వల భవిష్యత్తు నిర్మించాలని ప్రసంగించారు-

అధ్యక్షపీఠము నుండి కాంకరణ్ గారు మాట్లాడుతూ ప్రసంగానికి ఆదర్శమూర్తి అయిన నెహ్రూఅడుగుజాడలలో మనము నడుస్తూ నేటియుద్ధ ప్రమాదమును ఎదుర్కొనుటలో అన్ని రంగాలలో అభివృద్ధిశక్తి కలిగి కృషిచేయవలసి యున్నది- వీరిజన్మదినము బాలల దినముగా పరిగణింపబడుటవల్ల విద్యార్థులు తమజీవితాలను సరిదిద్దుకొనుటలో నెహ్రూగారిలాంటి ఆదర్శవంతులు కావాలని అన్నారు. డాడూరి గోపాల్‌రావు, పి. కృష్ణమూర్తిగార్లు కామురచించిన పద్యాల చదివారు. వక్తృత్వపు పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో మహమ్మద్ ఈసా ప్రథముడుగాను మాస్టర్ అంగయ్య ద్వితీయుడుగాను నెగ్గినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. కె. చారిగారు ప్రకటించారు- తర్వాత విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ యల్. జయరావు ప్రసంగిస్తూ స్థానికములో ప్రతిపక్షంగా ఈ బాలలదినము జరుపటము ముదావహముఅంటూ కృతజ్ఞతలు తెలిపారు-జాతీయ గీతానంతరము కార్యక్రమము ముగింపబడినది.

హిందీ ఆర్ట్సు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘము

హైదరాబాద్, నవం 18

హిందీ ఆర్ట్సు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘమొకటి గత ఆదివారము ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణదత్ అధ్యక్షతన జరిగిన సమావేశములో ఏర్పాటు చేయబడింది. ఈ సంఘానికి శ్రీమతి ప్రతిభను అధ్యక్షురాలుగా ఎన్నుకొన్నారు.

తదితర సభ్యులు:- శ్రీ గెరాల్డు యస్ బామ్ ఉపాధ్యక్షుడు, శ్రీ లక్ష్మీచంద్ కార్యదర్శి కుమారి ఉసాధవన్ సంయుక్తకార్యదర్శిని శ్రీ

పశు వైద్యశాలల నిర్వహణ

కొన్నిజిల్లాలలో ఆయా సమితులకు అప్పగింతకు సిఫారసు

హైదరాబాదు, నవంబర్ 18

రాష్ట్ర అంతరాల సంఘమువారు కృష్ణా, చిత్తూరు, కరీంనగర్ జిల్లాలలోని పశువైద్యశాలలను ఆయా సమితులకు అప్పజెప్పాలని ప్రణాళికా శాఖవారికి సిఫార్సుచేశారు.

ప్రభుత్వంతో సిఫార్సును ఆమోదించింది. ఈ వైద్యశాలలు సమితులకు అప్పటివ్వబడుకార్యక్రమము ప్రారంభమైంది.

వీరుచేసిన మరియొక సిఫార్సు ప్రకార ప్రతిజిల్లాలో అస్పత్రులలోని పని అస్పత్రిలోపనిచేయు పశువులకు డాక్టరుమధ్య పశు సంవర్ధక విస్తరణ ఉద్యోగిమధ్య పంచిపెట్టబడును.

ఈసిఫార్సుగృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపూర్, మహబూబ్ నగర్ జిల్లాల జిల్లాపశువుల డాక్టర్ల పని బాగా పెరుగుతుంది. కాబట్టి ఈ జిల్లాల్లో మరియొక పశువుల డాక్టరును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాల్సివస్తుంది.

సర్కిల్‌కోర్ కొనాధిపతి.

సంఘకార్యదర్శి శ్రీ లక్ష్మీచంద్ కొన్యావారి కార్యక్రమాన్ని వివరీకరిస్తూ ప్రతి సంవత్సరం ఈ సంఘము నీద విద్యార్థుల నిధికి 1000 రూపాయలు, క్రీడల కార్యక్రమాలకు 100 రూపాయలు విరాళాలిస్తుందని వెల్లడి చేశారు.

నేటినుండి

రీగల్ - హైదరాబాదు

ప్రతిరోజు 2-00, 5-30, 9-00

కామన్‌వెల్తు ఆర్థిక మండలి సమావేశం

లండన్‌లో నవంబరు 29న

లండన్, నవం 18

కామన్‌వెల్తు ఆర్థిక సహకారమండలి సమావేశం నవంబరు 29న లండన్‌లో జరుగుతుంది. ఈసమావేశం అధికారుల స్థాయిలో జరుగవలెనని కామన్‌వెల్తు ప్రభుత్వాలు అంగీకరించినవని కామన్‌వెల్తువ్యవహారాల కార్యాలయం ప్రకటించినది.

కామన్‌వెల్తు దేశాల మధ్య వాణిజ్యాన్ని ఎక్కువచేసే పద్ధతులను కనిపెట్టడం హర్షణీయమని జూన్‌లో జరిగిన సమావేశంలో కామన్‌వెల్తు ప్రధాన మంత్రులు అంగీకరించారు. ఇందుకు ఉపయోగపడే మొదటి చర్యగా కామన్‌వెల్తు సచివాలయము సహకారంతో కామన్‌వెల్తు ప్రభుత్వాల అధికారులు సమావేశమై తమ దేశాలమధ్య వాణిజ్యాన్ని ఎక్కువ చేసేందుకు ఉపయోగపడే ఉపాయాలను చర్చిస్తారు. ఆతరువాత వీరైనంత త్వరలో కామన్‌వెల్తుదేశాల వాణిజ్య మంత్రుల సమావేశం జరుగుతుంది.---

రష్యా నిపుణుల రాక

న్యూఢిల్లీ, నవం 18

లోహారో ఉక్కుకర్మాగారంనిర్మాణానికీ, భిలాయ్ ఉక్కుకర్మాగారము ఉత్పత్తిశక్తి పెంపొందింపచేయడానికీ సంబంధించిన సాంకేతిక అంశాలపై చర్చలు జరిపేనిమిత్తం రష్యా నుంచి ఢిల్లీవచ్చిన ఉత్పత్తి రంగానికి చెందిన నిపుణులు నిన్న భిలాయ్ వెళ్ళారు.

4వ వారం

1964 కేన్స్ చిత్రోత్సవంలో గోల్డెన్ టికెట్ పొందిన చిత్రం

ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్

(టెక్నికలర్ - ఫాక్స్‌స్కోప్)

(O. S. S. 117)

(వయోజనులకు మాత్రమే)



తా: పైర్ ఎంజెలి, కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోల్‌సెన్.

నౌరంగ్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

అద్భుతాకర్షణ

ఎలిజబెత్ రాణి ఇండియాలో పర్యటించిన 7 రీలర్ కలర్ చిత్రం.

-విజయ రిలీజ్

4వ సంయుక్త వారం

అభిమానపాత్రమైన పాటలతో యీ సంవత్సరపు వినోదాత్మక సాంఘిక చిత్రం

శ్రీ పిక్చర్స్:

సహేలి

తా: ప్రదీప్‌కుమార్, కల్పన, విజయ చౌదరి, రాజేంద్రనాథ్, సులోచనా ఛటర్జీ, కాజ్లు, జానీవిస్కీ, పోలీసన్, టున్‌టున్.

దర్శకత్వం: అర్జున్ హింగోరని

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్ హైదరాబాద్ — మనోహర్ నిజాం

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు హబీబ్‌టాకీస్ - నాందేడ్

—భగత్ పిక్చర్స్ రిలీజ్

6వ సంయుక్త వారం

జయభేరి పిక్చర్స్:

ప్రచండభైరవి

తా॥ కాంతారావు, రాజనాల, బాలయ్య, నాగయ్య, రాజసులోచన, వాసంతి.

అశోక్ హైదరాబాద్ — ప్యారడైజ్ నిజాం

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-00, 9-30

మరియు మోహన్ - నిజామాబాద్

—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

26-11-65 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప విడుదల

జాతీయభావాన్ని చాటే ప్రబోధాత్మక చిత్రం

మాతన పటుడు: దేబ్‌ముఖర్జి నటించిన

ఫిల్మాలయా సమర్పించు, రానో ఫిలిమ్స్:

తుహీ మేరి జిందగి

తా: దేబ్‌ముఖర్జి, నివేదిత, పలోమి, దర్శన్, లతాసిన్హా, అమర్, జాగిర్దార్.

నిర్మాత: ఎస్. ముఖర్జి

అశోక్ హైదరాబాద్

రచన, సంగీతం, దర్శకత్వం: రానోముఖర్జి

ప్యారడైజ్ నిజాం

—మ్యూజికల్ ఫిలిమ్స్